18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 10 నవంబర్ 2024 | పేజీలు 13

# శాఖల సమన్వయ లోపం

## సమస్యల్లో స్వయం సహాయక సంఘాలు



**పామిడి. మేజర్ న్యూస్ :** గత మూడేళ్ల క్రితం నగర పంచాయతీ నుంచి గ్రామ పంచాయతీగా రూపాంతరం చెందిన విషయం పాఠకులకు తెలిసిందే. అప్పటి నుంచి అన్ని శాఖల ఉద్యోగుల్లో ఓ రకమైన సదిగ్ధం నెలకొంది. ఒక్కో ఏడాది ఒక శాఖ ఇబ్బందులకు గురవుతూనే వచ్చారు. ప్రస్తుతం మెప్మా వంతు రానే వచ్చింది. దీంతో మెప్మా సీఓగా ఉన్న చంద్రశేఖర్ బదిలీ అయ్యారు. దీంతో స్వయం సహాయక సంఘాలను మెప్మా నుంచి డీఆర్డీఏకు బదలాయించారు. ఈ రెండు శాఖల సమన్వయ లోపం స్వయం సహాయక సంఘాలను సమస్యల్లోకి నెట్టేసింది. పామిడిలో ప్రగతి పట్టణ సమాఖ్యలో సుమారు 485 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. దాదాపు 19 మంది ఆర్పీలు పని చేస్తున్నారు. వీరు ప్రతిరోజూ సమావేశాలు నిర్వహించి ఆయా సంఘ సభ్యుల స్వయం ఉపాధిపై అవగాహన కల్పిస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్నారు. అయితే గత నాలుగు రోజులుగా మెప్మా లాగిన్లు లాక్పడ్డాయి. దీంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితి ఏర్పడింది. రుణాల మంజూరుకు మెప్మా సీఓ లేదా డీఆర్డీఏ ఏపీఎం స్థాయి అధికారులు సంతకం చేయాల్సి

మిగతా 4లో

## అనంత రెవెన్యూలో "హాం హాం ప్రసాదం"

- అక్రమార్జనే ధ్యేయంగా సివిల్ సప్లైలోకి ఎగబాకి
- ఎక్కడ పనిచేసినా ఏడాదిలోపే సాగనంపుతున్న వైనం
- అటెండర్ నుండి అడ్డదిడ్డంగా డిప్యూటీ తహసిల్దార్గా..
- నైపుణ్యం లేదు అవిశ్రాంత ఉద్యోగులపైనే విధుల భారం
- అనతి కాలంలోనే రూ.కోట్లకు పడగలెత్తిన వైనం
- విద్యా అర్హత పత్రాల్లోనూ అనుమానాలు ఎన్నో ?
- విజి"లెన్స్" నిఘా పెడితే ఆ ఉద్యోగికి కటకటాలే!!

04

# ది లీడర్..!

## టిసి వరుణ్ రాజకీయ ప్రస్థానం..

ప్రజారాజ్యం పార్టీలో పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు యువ నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన టిసి వరుణ్ అంచలంచలుగా పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజా నాయకుడిగా ఎదిగారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుండి ఉమ్మడి అనంతపురం జిల్లాలో జనసేన పార్టీకి ఆయన మార్గదర్శకం వహించారు. ఆయన సేవలను గుర్తించిన జనసేన పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించింది. రాష్ట్రంలోనే జనసేన పార్టీ బలంగా ఉన్న జిల్లాల్లో అనంతపురం జిల్లా ఒకటి. అంతేకాదు పార్టీ బలోపేతంలో భాగంగా జనసేన పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా.. పైలెట్ ప్రాజెక్టుగా అనంతపురం జిల్లా నుంచి ప్రారంభించడం జనసేన అధిష్టానానికి ఆనవాయితీగా వచ్చింది. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసి రాష్ట్రంలోనే అనంత జిల్లాను అగ్రమగామిగా నిలపడంలో టి సి వరుణ్ కృషి ఎనలేనిది.



### అహుడ చైర్మన్గా జనసేన జిల్లా అధ్యక్షులు టి సి వరుణ్..

సుదీర్ఘ పోరాట ఫలితం...
స్థితప్రజ్ఞతకు పట్టం..
అనంత జనసేన నాయకులు కార్యకర్తలలో హర్షం...



జనసేన అధినేత పవన్కళ్యాణ్తో అహుడ చైర్మన్ టీసీవరుణ్

అనంతపురం జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టీసి వరుణ్ని అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడ) చైర్మన్గా నియమిస్తూ కూటమి ప్రభుత్వం ప్రకటన చేయడంతో అనంతపురం జనసేన నాయకులు, వీర మహిళలు కార్యకర్తల్లో హర్షం వ్యక్తం అయింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు వరుణ్కు శుభాకాంక్షలు తెలుపుతూ సంబరాలు జరుపుకున్నారు.

■ అనంతపురం విద్య, మేజర్ న్యూస్

04

# క్రమశిక్షణ కలిగిన రాజకీయ నేత కుబేర్ యాదవ్

**రాజకీయ గురువు అమిలినేని అడుగుజాడల్లో ప్రజా సేవలో..**

**గాడి తప్పిన పాలనను సరి చేసే సమర్ధుడు చంద్రబాబు ఒక్కరే..**

**టిడిపి సీనియర్ నాయకులు జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు కుబేర్ యాదవ్...**

ప్రజా సేవే లక్ష్యంగా అంకితభావంతో పనిచేస్తున్న కుబేర్ యాదవ్ తన రాజకీయ గురువు అమిలినేని సురేంద్రబాబు అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు మరింత చేరువవుతున్నారు. తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఆయన అందిస్తున్న సేవలు గురించి 'మేజర్ న్యూస్' ప్రత్యేక కథనం.







**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజకవర్గం సెట్టూరు మండలంలోని మంగంపల్లి స్వగ్రామం. యశోదమ్మ,బాలకృష్ణ దంపతులకు ఒకే ఒక కుమారుడు కుబేర్ యాదవ్. నలుగురు కుమార్తెలు కలరు. ఆయన 1980 జూన్ 1 జన్మించారు. ఆయన బి,ఎస్సీ డిగ్రీ వరకు విద్యాభ్యాసం చేశారు. సౌమ్యుడు, మేధావి, విద్యావంతుడు, దాతృత్వ సేవా భావం స్వభావం కలిగిన ఉత్తమనాయకుడు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పింది. ఈ గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలంటే ఓకె ఒక్క సమర్థుడు మంచి సుపరిపాలన దక్షుడుగా పేరు ప్రఖ్యాతులు గాంచిన ముఖ్యమంత్రి నారా,చంద్రబాబుకే సాధ్యమని నమ్మకంతో భావించానని, తాను భావించి పసుపు రంగు పార్టీలో చేరానని

04



## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నోహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూల విరాట్కు ప్రత్యేక పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు శాస్త్రోప్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు దీర్చారు. సతీసమేత శ్రీవారికి ప్రత్యేక పూజలు జరిపి, తదుపరి స్వామి వారిని భాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు.

మిగతా 2లో

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ

▸▸ మొదటి పేజీ తరువాయి

నరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి తదనంతరం ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపం లో కొలువు ధీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. పవిత్ర కార్తీక మాసం శనివారాన్ని పురస్కరించుకుని మహిళలు పెద్ద ఎత్తున ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ప్రత్యేక పెన్షన్ లబ్ధిదారుల సదరం క్యాంప్ మూడు రోజులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎన్టీఆర్ ప్రత్యేక పెన్షన్ లబ్ధిదారుల ఎంపికకు నిర్వహించే సదరం ప్రత్యేక క్యాంప్ ను వారంలో మూడు రోజులు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారంలో మంగళవారం, గురువారం, శుక్రవారం ప్రత్యేక క్యాంపు లను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్వహిస్తున్నామని తెలిపారు. వీటిలో ప్రధానంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో 100 మందికి ఆయా రోజులలో పరీక్షలు నిర్వహించి సదరం ప్రత్యేక సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందన్నారు. వందకు మించి మిగతా వారిని అనుమతి ఇవ్వమని తెలిపారు. దీంతో ఉమ్మడి జిల్లాలోని లబ్ధిదారులు ఈ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రత్యేక ఓటరు నమోదును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : తహశీల్దార్ షర్మిల



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా ఎన్నికల అధికారి సిఇఓ, ఎపి వారి ఉత్తర్వులు మేరకు శని, ఆదివారం రెండు రోజులు 18 సంవత్సరాలు నిండిన వారు ఫామ్‌బి6 ద్వారా ఓటర్ గా పేరు చేర్చుకోవడానికి శని ఆదివారాలను ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంగా నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ షర్మిల తెలిపారు మండలంలోని ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని శనివారం తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ శనివారం ఆదివారం రెండు రోజులలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం జరుగుతుందని, ఓటర్ జాబితా పోలింగ్ బూత్లో బిఎల్‌వోలు వద్ద అందుబాటులో ఉంటుందన్నారు. అందులో తమఓటు నమోదు సరి చూసుకోవచ్చు అన్నారు. ఈ అవకాశంను మండల ప్రజల సద్వినియోగం చేసుకోని తమ పేరు ఓటరు జాబితాలో చేర్చుకోవచ్చని తహసిల్దార్ తెలిపారు.

## సీఎం,డిప్యూటీ సీఎంలకు ప్రత్యేక కృతజ్ఞతలు : జనసేన పురుషోత్తం రెడ్డి



**శింగనమల,మేజర్ న్యూస్ :** అనంతపురం మరియు హిందూపురం అర్బన్ డెవలఫ్ మెంట్ అధారిటీ అహుడా ఛైర్మేన్ గా టిసి వరుణ్ నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల బిపవన్ కళ్యాణ్ లకు జనసేన పార్టీ అనంతపురం జిల్లా కార్యదర్శి బొమ్మన పురుషోత్తమ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం,హిందూపురం ఉమ్మడి జిల్లాలో జనసేన పార్టీ అభివృద్ధికి టిసి వరుణ్ ఎంతో కృషి చేశారన్నారు.అటువంటి వ్యక్తికి ఉమ్మడి జిల్లాలకు చెందిన అహుడా ఛైర్మేన్ పదవి వరించడంతో జనసేన పార్టీ నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు.టిసి వరుణ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## గర్భవతులు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలి

### వైద్యాధికారి డాక్టర్ పావని



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భవతులు పోషక విలువలతో మిళితమైన తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఆహారంగా తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం డాక్టర్ పావని ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ పావని మాట్లాడుతూ గర్భిణీలు వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకోవాలని, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని భోజనంగా తీసుకోవాలని, అలా తీసుకుంటే అనారోగ్యానికి గురికాకుండా ఉంటారని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆడ, మగ పిల్లల మధ్య వ్యత్యాసం చూపరాదని, ఇద్దరూ సమానం అన్న భావన కలిగి ఉండాలని చెప్పారు. కొంతమంది మగ పిల్లల పట్ల వ్యామోహంతో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకుని గర్భంలో ఉన్నది ఆడపిల్ల అని నిర్ధారణ అయ్యాక అబార్షన్ లకు పాల్పడుతున్నారని, అలాంటివి చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ మాట్లాడుతూ కొంతమంది తమ పిల్లలకు నిర్ణీత వివాహ వయస్సు రాకమునుపే బాల్య వివాహాలు చేస్తున్నారని, అలాంటి చర్యలు నేరమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లలకు అన్ని రకాల ప్రోత్సాహకాలు అందిస్తుందని గుర్తు చేశారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం బేటి పడావో, బేటి బచావో కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. ఆడపిల్లలు బాగా చదువుకుంటే అన్ని సమస్యల పట్ల అవగాహన పెంచుకుంటారని గుర్తు చేశారు. అవగాహన కార్యక్రమానికి హాజరైన గర్భవతులకు వారి సహాయకులకు స్టాప్ నర్స్ సునీత భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, స్టాప్ నర్సులు సునీత, జీనతున్నిసా, ఫార్మసిస్ట్ మంగమ్మ, ఎల్.టి రాణి, సిహెచ్ఓ భవాని, భారతి, నాగ సురేఖ, హెబ్సిబా, హిమబిందు, ఏఎన్ఎం లు పద్మావతి, కోమల, చాముండేశ్వరి, అనూష, హేమలత, లలిత తదితరులు పాల్గొన్నారు.

## చట్టంప్రకారం నడుచుకోకుంటే తీవ్ర పరిణామాలు

### కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించిన అనంత

### ఎన్నికల వాగ్దానాలను ప్రశ్నిస్తే కేసులా?

### డీఎస్పీని కలిసి వినతిపత్రం అందజేసిన వైసీపీ నేతలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్:** " ఏ ప్రభుత్వం ఉన్నా చట్టం ప్రకారం, రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలి. కానీ, నేడు రాష్ట్రంలో అలాంటి పరిస్థితి కనిపించడం లేదు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే చాలు అక్రమ అరెస్టులు చేస్తున్నారు. వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు పెట్టి వేధిస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తీవ్ర పరిణామాలు ఉంటాయి" అని అనంతపురం జిల్లా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అధికారిక ఖాతాల ద్వారా, టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలు వివిధ సామాజిక మాధ్యమాల్లో పెడుతున్న పోస్టులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం వైసీపీ నాయకులతో కలిసి అనంతపురం డీఎస్పీ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. టీడీపీ సోషల్ మీడియా అకౌంట్ల నుంచి పోస్ట్ చేసిన వివరాలను డీఎస్పీకి అనంత వివరించారు. ఆ తర్వాత మీడియాతో అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ " వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టుల మీద అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పరిపాలనలో వైఫల్యం చెందింది. వాటిని కప్పిపుచ్చు కునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూ పర్ సిక్స్ హామీల అమలులో చేతులెత్తేసింది. వైఎస్ జగన్, ఆయన సతీమణి, తల్లి విజయమ్మ మీద, మాజీ మంత్రులు, మహిళా నేతల మీద జుగుబ్సాకరంగా చిత్రీకరించి పోస్టులు చేస్తున్నారు. వాళ్లను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? అసభ్య పోస్టులు పెడుతున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరుతున్నాం. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛను హరించేలా చంద్రబాబు పాలన కొనసాగుతోందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వేదాంతం నాగరత్నమ్మ, అనంతపురం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్లు ఫయాజ్, నార్పల సత్యనారాయణరెడ్డి, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, జేసీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ వెన్నం శివారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్లా బేగ్, కార్పొరేటర్లు ఇసాక్, రహంతుల్లా, వైసీపీ నాయకులు రాధాకృష్ణ, అమర్‌నాథ్‌రెడ్డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివద్ధి, పంచాయతీలకు ఆదాయం పెంచడమే లక్ష్యం

### రూ.25 కోట్లతో చేపట్టిన రోడ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

### ఉపాధి హామీ క్లస్టర్‌ల నమోదులో అక్రమాలపై చర్యలుతీసుకోండి

### అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

### ఎంపీడీఓలు, ఈ.ఓ.ఆర్.డిలు, ఎన్ఆర్ఈజీఎస్, పి.ఆర్.ఇంజనీర్లతో సమావేశం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గ్రామాలను ఓ వైపు అభివృద్ధి బాటలో నడిపించడంతో పాటు.. మరోవైపు పంచాయతీల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పని చేయాలని అధికారులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ఆమె ఎంపీడీఓలు, ఈ.ఓ.ఆర్.డిలు, ఎన్ఆర్ఈజీఎస్, పి.ఆర్.ఇంజనీర్లతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుతున్న పనులు, గ్రామాల్లో నెలకొన్న సమస్యల గురించి చర్చించారు. ముఖ్యంగా ప్రజలకు తక్షణ అవసరం ఏంటన్నది గుర్తించి ఆ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. పంచాయతీలలో త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాలు నిర్వహణ సరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి కనీస మౌళిక వసతులపై నిర్లక్ష్యం వహించడం వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఓ వైపు గ్రామాల్లో సమస్యలు తీర్చడంతో పాటు ఇంకో వైపు పంచాయతీల ఆదాయాన్ని ఎలా పెంచాలన్న దానిపై దృష్టి సారించాలన్నారు. ప్రజలపై భారం పడకుండా.. ఆదాయ వనరులు పెంచే మార్గాలు చూడాలన్నారు. ప్రతి ఒ?క్కరూ ఇంటి గుత్తలు చెల్లించే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. పంచాయతీలు, మండలాల వారిగా మంజూరైన నిధులు.. వాటితో చేపట్టాల్సిన పనులు గురించి చర్చించారు. ఇటీవల రాప్తాడు నియోజకవర్గంలో 25కోట్ల ఉపాధి హామీ నిధులతో మంజూరైన రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులు సూచించారు. పనుల్లో ఎక్కడా నాణ్యతా లోపం కానీ.. ఆలస్యం కానీ కనిపించకూడదన్నారు. పనులు నాణ్యత లేకపోతే.. బిల్లులు రావన్న విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలన్నారు. మరోవైపు ఉపాధి హామీ అక్రమాల గురించి కూడా చర్చించారు. ఎక్కడా చిన్న లోపం కనిపించినా చర్యలు తీసుకోవాలని అధికారులు ఎమ్మెల్యే సునీత ఆదేశించారు..

## బెలుగుప్ప గ్రామంలో నేటి నుంచి శ్రీవర సిద్ధి వినాయక ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** శ్రీ వరసిద్ధి వినాయక ధ్వజస్తంభ ప్రతిష్ఠామహోత్సవం శ్రీ విఘ్నేశ్వర ఆలయం ప్రాంగణం నందు వేదోక్తముగా వైభవోపేతముగా నిర్వహించుటకు సర్వము సిద్ధమైందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం యాగశాలలో హోమాలను నిర్వహించుటకు సిద్ధం చేశారు. ఆదివారం ఉదయం





జరుగు కార్యక్రమం వివరములు ఆదివారం ఉదయం 7గంటలకు అష్ట ద్రవ్య మహా గణపతి హోమము, వాస్తు పూజ సాయంత్రం 4 గంటలకు వాస్తు బలి, వాస్తు హోమములను వేద పండితులు నిర్వహిస్తారు. అనంతరం వచ్చిన భక్తులకు ప్రసాద వినియోగము ఉండనని, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విఘ్నేశ్వరుని కృప పొందుగలరని శ్రీ



విఘ్నేశ్వర ఆలయ సేవాసమితి సభ్యులు, ప్రధాన అర్చకులు శ్రీ పంచాంగం రాంబాబు స్వామి, గ్రామ పెద్దలు, భక్తులు తెలిపారు.

### డాబాలు, రెస్టారెంట్లలో

# మద్యపానం నిషేధం..

## ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**డాబాలు, రెస్టారెంట్లలో మద్యం సేవించడానికి అనుమతించినా, అక్రమంగా మద్యం విక్రయాలు కొనసాగించినా చర్యలు**

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో డాబాలు, రెస్టారెంట్ల యజమానులకు పలు సూచనలు జారీ**

**జిల్లాలోని 5 పోలీసు సబ్ డివిజన్ల పరిధుల్లోను డీఎస్పీలు, సి.ఐ ల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం.. దిశానిర్దేశం**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** డాబాలు, రెస్టారెంట్లలో మద్యం సేవించడం నిషేధం... మద్యపానాన్ని అనుమతించినా, రహస్యంగా విక్రయాలు సాగించినా చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ పి.జగదీష్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని డాబాలు, రెస్టారెంట్ల యజమానులతో ఆయా డీఎస్పీలు, సి.ఐ లు శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డాబాలు, రెస్టారెంట్ల యజమానులకు పోలీసులు చేసిన సూచనలు ఇలా.. డాబాలు, రెస్టారెంట్లలో ఎవరూ మద్యం సేవించరాదు. ఎట్టిపరిస్థితుల్లోను అనుమతించడం, రహస్యంగా మద్యం అక్రమంగా విక్రయించడం చేయరా దు. ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అని తెలిపారు. డాబాలు, రెస్టారెంట్లు మరియు ఆయా పరిసరాలు స్పష్టంగా కన్పించేలా సిసికెమేరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. డాబాలు, రెస్టారెంట్లలో దందాలు, సెటిల్మెంట్లకు పాల్పడటం చేసినా... ఇందుకు అనుమతించినా/ ప్రోత్సహించినా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. మద్యం సేవించి డ్రైవ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే వీలున్నందున డాబాలు, రెస్టారెంట్లలో మద్యపానానికి అనుమతి ఇవ్వకండి అని అన్నారు. మద్యం తాగిన మత్తులో కొందరు నేరాలకు ఒడిగట్టడం... మహిళా ప్రయాణీకుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, ఈవ్ టీజింగ్ పాల్పడటం వీలున్నందున ఎట్టి పరిస్థితులలో డాబాలు, రెస్టారెంట్లలో మద్యపానానికి అనుమతి ఉండకూడదు అని తెలిపారు. డాబాలు, రెస్టారెంట్లలో మైనర్ బాలులతో పని చేయించడం, పనిలో ఉంచుకోవడం చట్ట విరుద్ధం... ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రతీ డాబా, రెస్టారెంట్ వద్ద ఇక్కడ మద్యపానం నిషేధం... ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు అంటూ ఫ్లెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేయాలి అని తెలిపారు.

## అహుడ చైర్మన్ టి సి వరుణ్‌కు శుభాకాంక్షలు..
## జనసేన నాయకులు పవనిజం రాజు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అహుడా చైర్మన్ గా నియమితులైన జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జ్ టి సి వరుణ్ కు జనసేన పార్టీ నాయకులు పవనిజం రాజు శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీని అనంత జిల్లాలో ముందుండి నడిపించిన వరుణ్ అన్నకు ఈ పదవి రావడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. ఇలాంటి మరిన్ని ఉన్నత పదవులు వరుణన్న అధిరోహించాలని రాజు ఆకాంక్షించారు.

### విద్యుత్ సర్దుబాటు

# చార్జీల భారాన్ని మోపడం..

## రాష్ట్ర ప్రజలను మోసగించడమే!!

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలను పెంచబోమని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన ఐదు నెలలకే సర్దుబాటు పేరుతో ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపడం రాష్ట్ర ప్రజలను వంచించడమేనని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు సోనియా సీన, అబ్బాస్ విమర్శించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉరవకొండ విద్యుత్ ఏఈ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఒకపక్క సూపర్ సిక్స్ పథకాల పేరుతో ఉచితాలు ప్రకటించి మరోపక్క విద్యుత్ చార్జీల పేరుతో పేద ప్రజలపై భారాన్ని మోకడం సరికాదన్నారు. గత ఐదేళ్లలో జగన్ రూ.35వేల కోట్ల విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై అధిక భారాన్ని మోపారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలలకే రూ.17వేల కోట్లు విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపేందుకు సిద్ధమవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తక్షణమే విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని విరమించుకోవాలని లేదంటే వామపక్షాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సంబంధిత వినతి పత్రాన్ని విద్యుత్ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్, ఎర్రి స్వామి, రమేష్, హరి ప్రసాద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



### కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని...

## ఈ నెల 12న చలో విజయవాడకు పిలుపు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం కౌలు రైతుల అన్ని రకాల సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకోవాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెద్ద ముష్టూర్ వెంకటేశులు, జిల్లా కార్యదర్శి ప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దముష్టూరు వెంకటేశులు, జిల్లా కార్యదర్శి ప్రసాద్ నాయక్ విలేకరులతో మాట్లాడారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు హరిబాబు పిలుపుమేరకు కౌలు రైతుల ను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న (నవంబర్) విజయవాడ కేంద్రంగా పెద్ద ఎత్తున సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు జిల్లావ్యాప్తంగా కౌలు రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి ఆశించిన దిగుబడులు రాక కౌలు రైతులు ఎంతోమంది ఆత్మహత్య చేసుకున్నట్లు వారు ఆందోళన వ్యక్తం చేశారు. కౌలు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరికి కౌలు రైతు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతు కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. కౌలు రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12న విజయవాడ కేంద్రంగా తలపెట్టిన కౌలు రైతు సదస్సుకు జిల్లా వ్యాప్తంగా కౌలు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## బహుజన లాయర్ ఫోరం జిల్లా సహాయ కార్యదర్శిగా డిఎం నరసింహమూర్తి



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** బహుజన లాయర్ ఫోరం జిల్లా జాయింట్ సెక్రటరీగా డిఎం నరసింహమూర్తి ఎన్నికయ్యారు. ఆదివారం రాయదుర్గంలో బహుజన సమాజ్ పార్టీ కార్యాలయం జరిగిన బహుజన లాయర్ ఫోరం కార్యక్రమంలో నరసింహమూర్తి జిల్లా సహాయ కార్యదర్శి ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిందనూర్ నాగరాజు, జిల్లా కన్వీనర్ నారాయనప్ప, జిల్లా అధ్యక్షులు మూర్తి, ప్రధాన కార్యదర్శి మహేశ్వరీ పాల్గొన్నారు. వామపక్ష భావాలు గల్గిన నరసింహ మూర్తి న్యాయవాదుల జిల్లా ఫోరం సహాయ కార్యదర్శిగా ఎంపికకావటంపట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. నూతన సహాయ కార్యదర్శి విలేకరులతో మాట్లాడుతూ పేదప్రజలకు న్యాయ సేవలు అందించేందుకు న్యాయవాదుల జిల్లా సంఘం నాయకుడిగా తన వంతు బాధ్యతలు కచ్చితంగా నిర్వహిస్తామని, తన ఎంపికకు సహకరించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

### క్యాన్సర్ మహమ్మారిని సమూలంగా

## నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యం

**వైద్యాధికారులు డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** క్యాన్సర్ వ్యాధి బాధితులకు మెరుగైన వైద్యం అందించి, రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారిని సమూలంగా నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆదిశగా వైద్య ఆరోగ్యశాఖ క్షేత్రస్థాయిలో చర్యలకు ఉపక్రమించినట్లు వైద్యాధికారులు డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం క్యాన్సర్ స్క్రీనింగ్ పట్ల ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని డాక్టర్లు ఆరోగ్య సిబ్బందికి సూచించారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్ పి, ఆశా కార్యకర్తలు సమన్వయంతో గడపగడపకు వెళ్లి కుటుంబ సభ్యులకు క్యాన్సర్ వ్యాధి ఎలా వస్తుంది, వ్యాధి లక్షణాలు గురించి వివరించాలని చెప్పారు. వైద్యాధికారులు, స్వచ్ఛంద సంస్థలు, యువత చేయి చేయి కలిపి క్యాన్సర్ వ్యాధిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. క్యాన్సర్ వ్యాధికి కారణమైన పొగాకు ఉత్పత్తులు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు నాగ శంకర్, సుశీలమ్మ, ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 21వ అఖిల భారత పశుగణన తనిఖీ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నరసాపురం, ఎర్రగుడి, సీర్పి గ్రామాల్లో మండల పశు వైద్యాధికారి రమేష్ పర్యటించి 21వ అఖిల భారత పశుగణన శనివారం తనిఖీ చేయడం జరిగింది. పశుగణన చేసే అధికారులు పశువుల జాతులు, వయస్సు తప్పులు లేకుండా సరిగా గుర్తించి రాయాలన్నారు. ప్రతిరోజు కనీసం 20 గృహాలు సర్వే చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి గృహాన్ని సందర్శించి సరైన సమాచారం సేకరించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు ఎర్రి స్వామి, సుదర్శన్ పాల్గొన్నారు.

## వృద్ధుడు ఆత్మహత్య



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని అరవింద నగర్ మూడవ క్రాస్‌లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన నరసింహులు (65) అనే వృద్ధుడు చికిత్స పొందుతూ శనివారం సాయం త్రం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాలోని కనగానపల్లి మండలం గొందుపల్లి గ్రామానికి చెందిన ఇతను నగరంలోని అరవింద నగర్ మూడవ క్రాస్ లో అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించిన కళాశాల విద్యార్థులు అతని జేబులో ఉన్న వివరాల ఆధారంగా అతని కుటుంబ సభ్యులకు సమాచారాన్ని తెలియజేశారు. వారు అందుబాటులో లేకపోవడంతో ఆ వృద్ధుడిని విద్యార్థులే అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆత్మహత్యకు గల కారణాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మద్దిలేటి మృతదేహానికి నివాళి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: :** మరుగుజ్జు సంఘం నాయకులు మద్దిలేటి రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందడంతో ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ నాయకులు శనివారం సరోజన ఆస్పత్రి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సామ్రాట్ మధు విహెచ్పిఎస్ నగర కమిటీ అధ్యక్షులు నాగరాజు, అధ్యక్షులు పుల్లన్న, నాయకులు చిలమత్తూరు లక్ష్మీమూర్తి విద్యార్థి సంఘం నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, గార్లదిన్నె మండల అధ్యక్షులు నాగభూషణం, నాగేశ్వర్ రెడ్డి ఇస్మాయిల్, సూర్యనారాయణ ,చెన్న రాయుడు, ఎంఎస్పి నిషార్వమద్, కళామండలి అధ్యక్షురాలు కృష్ణవేణి తదితరులు ఉన్నారు.



జనసేన అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిసి వరుణ్ తదితర నేతలు

# ది లీడర్..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

### స్థితప్రజ్ఞతకు ప్రతీక.. టి సి వరుణ్..

దేశ విదేశాల్లో విద్యను అభ్యసించి వ్యాపార రంగంలో రాణిస్తున్న టీసీ వరుణ్ కు రాజకీయాల్లో ఎన్నో ఎదురు దెబ్బలు తగిలాయి. వాటన్నిటిని ఖాతర్ చేయకుండా.. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ బలమైన నాయకుడిగా ఎదుగుతూ వచ్చారు. పవన్ కళ్యాణ్ ఆదేశాలే శిరోధార్యంగా పనిచేస్తూ వచ్చారు. గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో అనంతపురం అర్బన్ టికెట్ దాదాపు ఖరారు అయిందనుకున్న క్రమంలో చివరి నిమిషంలో కూటమి ధర్మంలో భాగంగా టిడిపికి కేటాయించినప్పటికీ టి సి వరుణ్ ఎంతో హుందాగా వ్యవహరించారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ రాజకీయ వ్యూహానికి అనుగుణంగా తాము నడుచుకుంటామని కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేశారు. ఎంతోమంది అవమానపరిచినా.. అవహేళన చేసినా.. అనంతపురం జిల్లా జనసేన పార్టీని ముందుండి నడిపిస్తూ.. స్థితప్రజ్ఞతకు ప్రతీకగా వరుణ్ నిలిచారని.. అందుకే జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మనసులో వరుణ్‌కు ఎప్పుడూ స్థానం ఉంటుందని, అహుడ చైర్మన్ పదవి రావడం ద్వారా మరోసారి విస్పష్టమైంది.

### జనసేన నాయకులు, కార్యకర్తల సంబరాలు..

కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అనంతపురం జనసేన పార్టీ నాయకులు పలు నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో రెండవ విడతలో ప్రభుత్వం విడుదల చేసిన నామినేటెడ్ పదవుల జాబితాలో జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ కు అహుడ చైర్మన్ పదవి కేటాయిస్తూ ప్రకటన రావడంతో అనంతపురం జిల్లా జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ జిందాబాద్.. టీసీ వరుణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

## అనంత రెవెన్యూలో " హాం హాం ప్రసాదం"



### అక్రమార్జనే ధ్యేయంగా సివిల్ సప్లైలోకి ఎగబాకి

- ఎక్కడ పనిచేసినా ఏడాదిలోపే సాగనంపుతున్న వైనం
- అటెండర్ నుండి అడ్డదిడ్డంగా డిప్యూటీ తహసిల్దార్‌గా..

- నైపుణ్యం లేదు అవిశ్రాంత ఉద్యోగులపైనే విధుల భారం
- అనతి కాలంలోనే రూ.కోట్లకు పడగలెత్తిన వైనం
- విద్యా అర్హత పత్రాల్లోనూ అనుమానాలు ఎన్నో ?
- విజి"లెన్స్" నిఘా పెడితే ఆ ఉద్యోగికి కటకటాలే!!

**అనంతపురం మేజర్ న్యూస్ :** ఆయనకు ఆ ఉద్యోగం ఎలా వచ్చిందో గాని ... అటెండర్‌గా రెవెన్యూ శాఖలోని ప్రభుత్వ కొలువులో చొరబడి టైపిస్టుగా ఆర్ఐ గా , ఇప్పుడు ఏకంగా డిప్యూటీ తహసిల్దార్.. అంచలంచెలుగా అలా అలా అడ్డదిడ్డంగా ఎదిగిపోయి రూ. కోట్లు అక్రమ సంపాదన వెనకేసుకున్నాడని తెలిసింది. మొదట రెవెన్యూలో ఉన్న ఆయన మరింత సంపాదన కోసం సివిల్ సప్లై లోకి వెళ్లినట్టు తెలిసింది. ఉద్యోగ ప్రారంభంలోనే తొక్కరాని అడ్డదారులన్నీ తొక్కి ధర్మవరం, ఉరవకొండ, పుట్టపర్తిలతో పాటు పలు నియోజకవర్గాల్లో పనిచేసి చుక్కల భూములను కూడా చక్కగా తన ఖాతాలో వేసుకున్నాడని తెలిసింది. ఇతని అక్రమాస్తులు కూడా బోలెడన్ని ఉన్నాయని, అనంతనగరంలో కూడా రూ. 50 లక్షల ఇల్లు కూడా ఉందని తెలిసింది. ఇక్కడ మరో విషయం ఏమిటంటే విధులలోని నైపుణ్యం పెద్దగా లేనప్పటికీ కొందరు విశ్రాంత ఉద్యోగులే ఆధారంగా కాలాన్ని నెట్టుకొస్తున్నారని తెలిసింది.

ఇదే కాదు సుమీ ఇతని విద్యార్హత సర్టిఫికెట్స్‌లోను బోలెడన్ని అనుమానాలు ఉన్నాయని , వాటన్నింటిని కూడా విజిలెన్స్ నిఘా పెట్టి పరిశీలన చేస్తే ఓ ప్రభుత్వ ఇంటిదొంగ అవినీతి అనకొండగా ఎదిగాడా అన్నది సుస్పష్టమవుతుందని కొందరు నిజాయితీ విశ్వసనీయ ఉద్యోగులు అంటున్నారు.

ఎవరా ఉద్యోగి, అతని ఆస్తులు ఎక్కడున్నాయి, ఆయన పని చేసిన ప్రాంతాల్లో చేసిన అవినీతి ఏంటి, ఎందుకు ఎక్కడ పని చేసినా ఆరు నెలలు, ఏడాదిలోపే ఆ ప్రాంతం నుండి వచ్చేస్తున్నాడు, నిఘా దర్యాప్తు సంస్థలు కాసింత విచారణ చేసినా పనిచేస్తున్న ఆ ప్రాంతం నుండి మరోచోటికి బదిలీపై వెళున్నాడని కూడా తెలుస్తోంది. ఈ ఉద్యోగికి సంబంధించిన మరింత సమాచారం అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా మరో కథనంలో మీ "మేజర్ న్యూస్" పాఠకుల ముందుకు తెస్తుంది.

## బుదివర్తి గ్రామ సమీపంలో 400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుదివర్తి గ్రామ శివారులో కంప చెట్లలో అక్రమ నాటు సారా తయారు చేస్తున్నారని రాబడిన సమాచారం మేరకు ఎస్సై శివ సిబ్బంది తో పాటు దాడి చేసి సుమారు 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగింది. నాటుసార తయారు చేస్తున్న వారనీ చుట్టుప్రక్కల చూడగా ఎవరు కనబడలేదు. కేసు నమోదు చేసి ముద్దాయి ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శివ తెలిపారు మండలంలో ఎవరైనా నాటు సారా అమ్మిన, తయారు చేసిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## శాఖల సమన్వయ లోపం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఉంది. పామిడి స్వయం సహాయక సంఘాలకు ఎవరు సంతకాలు పెట్టాలో దిక్కుతోచని దుస్థితి నెలకొంది. పలు సంఘాలు నూతన రుణాలకు డాక్యు మెంట్లు సిద్ధం చేసుకున్నాయి. మెప్మా సీఓను బదిలీ చేసి డీఆర్డీఏకు బదలాయిం చినట్లు మెప్మా అధికారులు తెలియజేశారు. డీఆర్డీఏ అధికారులు తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదంటూ పొంతనలేని సమాధానాలు చెబుతూ దాటవేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో ఆయా స్వయం సహాయక సంఘాల సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

ఈ విషయంపై మెప్మా పీడీ విశ్వజ్యోతిని అడుగగా పామిడి గ్రామ పంచాయతీగా రూపాంతరం చెందడంతో మెప్మా వ్యవ స్థను రద్దు చేసి డీఆర్డీఏకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు.

ఈ విషయంపై డీఆర్డీఏ పీడీ ఈశ్వరయ్యను సంప్రదించగా ఆయన స్పందించడం లేదు.



### ఎలాంటి సమాచారం లేకుండా రద్దు చేశారు :

పామిడి నగర పంచాయతీ నుంచి గ్రామ పంచాయతీగా మారి సుమారు మూడేళ్లు దాటింది. ఉన్నఫలంగా ఎలాంటి సమాచారం లేకుం డా మెప్మా వ్యవస్థను రద్దు చేశారు. దీంతో స్వయం సహాయక సంఘాల లావాదేవీలు స్థంభించిపోయాయి. కొత్త రుణాలు మంజూరుకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. మెప్మా అధికారు లను అడిగితే డీఆర్డీఏ వారికి అప్పగించామంటున్నారు. డీఆర్డీఏ వారిని అడిగితే ఒక్కో సారి ఒక్కో పొంతన లేని సమాధానాలు చెబుతూ దాటవేస్తున్నారు.

● నిర్మల, ప్రగతి పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, పామిడి.

### రుణం కోసం రణం చేసినట్లుంది

స్వయం సహాయక సంఘం సభ్యులు తీసుకున్న రుణాన్ని చెల్లించాము. తిరిగి కొత్త రుణం తీసుకునేందుకు అన్ని పేపర్లు రెడీ చేశాము. అయితే కొత్త రుణం కోసం రణం చేసినట్లుంది. ఆర్పీలను అడిగితే ఏదేదో చెబుతున్నారు. మరికొన్ని రోజులు వేయిట్ చేయండి. కొత్త లోన్లు వస్తాయని చెప్పి వెనక్కు పంపుతున్నారు. ఎన్నో అవసరాలకు డబ్బు అత్యవసరమైంది.

● రమాబాయి, శ్రీ లక్ష్మీ గనపతి మహిళా సంఘం సభ్యురాలు, పామిడి.



## క్రమశిక్షణ కలిగిన రాజకీయ నేత కుబేర్ యాదవ్...

▸▸ మొదటి పేజీ తరువాయి

తెలిపారు. ఏ రాజకీయ పార్టీలోనైనా తాను పనిచేసిన అంకితభావంతో పనిచేశానన్నారు. నాయకుడంటే కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేసేలా సేవకుడై సేవలు చేయాలన్నారు.

### అమిలినేని బాటలో కుబేర్ యాదవ్..









2009 జనవరి 2న ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భావ సభకు కళ్యాణ దుర్గం నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి 20వేల మంది వరకు తన అనుచర వర్గాన్ని అన్న అమిలినేని ఆదేశాల మేరకు వాహనాల్లో తరలించారు. చిత్తూరు మండల కన్వీనర్ గా 2009లో సార్వత్రిక ఎన్నికల్లో బీసీ అయిన యాదవ సామాజిక వర్గానికి చెందిన కుబేర్ యాదవును గుర్తించి పి ఆర్ పి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఉన్నప్పటికీ పార్టీ కోసం వదులుకున్నాను అన్నారు. అనంతరం ఎన్ రఘువీరారెడ్డి నాయకత్వంలో కుబేర్ యాదవ్ సమర్థవంతంగా పనిచేశారు. రాహుల్ గాంధీ పాద యాత్రలో కలిసి నడిచారు. జాతీయస్థాయిలో ఆయనకు ఎన్నో పరిచయాలు ఉన్నాయి. అయితే 2024 ఫిబ్రవరి 29న అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నాయకత్వంలో సురేంద్రబాబు ఆధ్వర్యంలో పసుపు కండువాను కప్పుకున్నారు. ప్రజలకు సేవలు అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటూ మంచి పేరు సంపాదించుకున్న కుబేర్ యాదవ్ ఇక తన రాజకీయ ప్రయాణం అన్న అమిలినేని అడుగుజాడల్లోనే అంటూ స్పష్టం చేశారు. పార్టీ కోసం ప్రజల కోసం పరితపిస్తూ ఏమి ఆశించకుండా పనిచేసే ఇలాంటి కార్యకర్తలు టిడిపికి ఎంతో అవసరం అని ఆ పార్టీ అధిష్టానం భావించడం కుబేర్ యాదవ్ నిబద్ధతకు నిదర్శనం.



# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి, శంకుస్థాపన చేసిన రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు. శనివారం మండలంలోని కల్యం, కాదలూరు, మళ్ళికేతి గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. మొదటగా కల్యం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకుడు తిప్పే స్వామి ఆధ్వర్యంలో హులికల్ పంచాయతీకి సంబంధించి రూ. 83 లక్షలతో నూతనంగా సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా కల్యం తిప్పేస్వామి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పడుతున్న హులికల్ ప్రజలకు ఇకనుంచి మహర్దశ రోడ్డుకు శ్రీకారం చుట్టారు అని తిప్పేస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ హనుమంత్ రెడ్డి, ఎంపీటీసీ గంగాధర్, నాయకులు మురిడి ఆనంద్ రెడ్డి , బంకు పరమేశ్వర, డి ఈ ఈ సుధాకర్ నాయక్, పంచాయతీ కార్యదర్శి రాజు, ఇంజనీర్లు సురేష్ రెడ్డి, లైన్మెన్ శ్రీనివాస్, మంజునాథ్, హనుమేష్ పాల్గొన్నారు.

# ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి పరిసర ప్రాంతాల నుంచి వైద్య చికిత్సల నిమిత్తం కదిరి ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యశాల అందించడానికి, హాస్పిటల్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. కదిరి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ కమిటీ చైర్మన్ గా రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. శనివారం స్థానిక ఏరియా హాస్పిటల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందుకంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఎమ్మెస్ పార్థ సారథి హాజరయ్యారు. ఎమ్మెల్యే అందుకుంటా మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం విద్యా వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయుష్మాన్ భారత్ పేరుతో మెరుగైన వైద్య సేవలు సౌకర్యాలు కల్పిస్తోందని వివరించారు. ప్రజలకు వైద్యం అందించడంలో వైద్యులకు పూర్తి సహకారం అందిస్తామని చైర్మన్‌గా హాస్పిటల్ అభివృద్ధి కి సైతం కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సందర్భంగా పోస్టర్ల ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ డాక్టర్ శంకరయ్య, ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ హుస్సేన్ వైద్యులు, ఇబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.




# పప్పుశనగకు ఎండు తెగులు



యాడికి, మేజర్ న్యూస్ : పంటల పరిశీలనలో భాగంగా మండలంలోని నిట్టూరు కొత్తపల్లి గ్రామ రైతన్నలు సాగుచేసిన పప్పు శనగ పైర్లను మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం పంటకు ఎండు తెగులు సోకి పంట ఎండిపోతుందని గమనించారు. ఎండు తెగులు వ్యాప్తి చెందకుండా నివారణ కోసం ప్రోపీకొనసోల్ లేదా టూబికొనజోల్ లీటరు నీటిలో 2 మి.లీ కలుపుకుని పిచికారీ చేస్తే వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు అవకాశం ఉందని తెలిపారు. గ్రామ రైతులు అందరికీ ఎండు తెగులు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మహబూబ్ బాష, గ్రామ వ్యవసాయాధికారి రమేష్, రైతులు పాల్గొన్నారు.

# లేపాక్షి నవోదయ విద్యాలయంలో 9, 10వ తరగతిలో ప్రవేశం పొందుటకు దరఖాస్తు గడువు పొడిగింపు




లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి మండల కేంద్రంలోని స్థానిక జవహర్ నవోదయ విద్యాలయములలో 2025 -2026 విద్యా సంవత్సరానికి గాను 9, 11వ తరగతిలో ప్రవేశం పొందుటకు నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఆన్లైన్లో దరఖాస్తు చేసు కొనుటకు తుది గడువు నవంబర్ 09వ తేదీ నుంచి నవంబర్ 19వ తేదీ వరకు పొడిగించడ మైనదిని నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఎం నాగరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సదావకాశాన్ని ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో ప్రస్తుతం 8వ తరగతి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నవోదయ వెబ్సైట్ మెయింటెనెన్స్ లో ఉన్నందున వెబ్సైట్ నందు అప్లై చేయడం కుదరదు కనుక, ఈ క్రింది లింక్ ద్వారా మాత్రమే అప్లై చేయాలని తెలియజేశారు. తొమ్మిదవ తరగతి అప్లై చేసుకొనుటకు హెచ్‌టిటిపిఎ స్://సిబిఎస్ఇఐటి ఎంఎస్.ఎన్ఐసి/2024/ఎన్‌విఎస్ఐఎక్స్, 11 వ తరగతి దరఖాస్తు చేసు కొనుటకు కింద కనపరిచిన లింక్ హెచ్‌టిటిపిఎస్://సిబిఎస్ఇఐటిఎంఎస్.ఎన్ఐసి.ఐఎన్/2024/ ఎన్‌విఎస్ఐఎక్స్.

# కరెంటు చార్జీల భారాన్ని తగ్గించాలి

## - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాకెట్ల మధుసూదన్ రెడ్డి డిమాండ్

## - నగరంలోని టవర్ క్లాక్ వద్ద భారీ ఎత్తున నిరసన - అనంతపురం నగరంలో ర్యాలీ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పేద ప్రజలపై పెంచిన కరెంటు భారాన్ని పూర్తిగా తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాకెట్ల మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఉదయం నగరంలోని టవర్ క్లాక్ వద్ద పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆదేశాల మేరకు రాష్ట్ర మైనార్టీ విభాగం అధ్యక్షుడు దాదాగాంధీ అధ్యక్షతన నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా అధ్యక్షుడు రాకెట్ల మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన తరువాత మరోసారి దీపాలే దిక్కుగా మారే పరిస్థితి నెలకొందని వారు వినూత్న రీతిలో నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అనేక హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎలాంటి చార్జీలను ప్రజలపై భారం మోపమని చెప్పిన ఎన్నికల హామీలను వారు పక్కన పెట్టేసారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రజానీకం పై ట్రూ అప్ చార్జీల పేరుతో అదనపు భారాన్ని మోపే అధికారం కూటమి ప్రభుత్వానికి లేదని వారు మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మరోసారి చీకటి రోజులు వచ్చే పరిస్థితి నెలకొందని అన్నారు. వైయస్ షర్మిల నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజా పోరాటాలకు కాంగ్రెస్ పార్టీ పూర్తి సన్నద్ధతం అవుతుందని తెలిపారు. ప్రజల పక్షాన నిలిచి ప్రజలకు అండగా నిలుస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు సంక్షేమాన్ని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఎప్పటికప్పుడు తప్పు పడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ పాల్గొన్నారు.



# అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టకు ప్రత్యేక చర్యలు

## - శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి - విధి నిర్వహణలో సిబ్బంది తప్పు చేస్తే చర్యలు తప్పవు - ఎస్పీ వి.రత్న

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం ప్రాంతంలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టడమే గాక అసాంఘిక కార్యకలాపాల నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ వి రత్న తెలిపారు. శనివారం స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. డీఎస్పీ కెవి మహేష్ తో పాటు సిఐలు, ఎస్సైలతో హిందూపురంలోని శాంతిభద్రతల విషయంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పి రత్న మాట్లాడుతూ జిల్లాలో అతిపెద్ద పట్టణంగా పేరు ఉన్న హిందూపురం ప్రాంతంలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా అసాంఘిక కార్యకలాపాలను అడ్డకట్ట వేయడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, పబ్లిక్ సహకారంతో ప్రధాన రహదారుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. దీని ద్వారా ప్రమాదాలు, దొంగతనాలు గుర్తించడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా రాత్రి వేళల్లో ప్రధాన వీధులతోపాటు శివార ప్రాంతాల్లో రెండు డ్రోన్ కెమెరాల ద్వారా పోలీస్ గస్తీ తిరగడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖకు సంబంధించిన ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని త్వరలోనే పోలీస్ శాఖ ద్వారా పట్టణంలో పెట్రోల్ బంక్ ప్రారంభించడం జరుగుతుందని ఎస్పీ స్పష్టం చేశారు. చిలమత్తూరు మండలంలో జరిగిన గ్యాంగ్ రేప్ సంఘటన దృష్టిలో ఉంచుకొని గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా వేశామన్నారు. గ్యాంగ్ రేప్ సంఘటన పట్ల ఎప్పటికప్పుడు ఫాలో అప్ లో ఉన్నామని, ఇప్పటికే విచారణ చేశామని మరింత లోతుగా విచారణ చేస్తున్నామని దీనిలో డీఎన్ఏ రిపోర్ట్ రావాల్సి ఉందన్నారు. జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించడంలో సిబ్బంది తప్పు చేస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. హిందూపురం సబ్ డివిజన్‌కు త్వరలోనే మంచి పోలీస్ సిబ్బందిని నియమించి ప్రాంతాన్ని ప్రశాంత వాతావరణంలోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో డీఎస్పీ కేవీ మహేష్, సిఐ లు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, కరీం, జనార్ధన్, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా కటిక జయరాం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అనంతపురము జిల్లా అధ్యక్షులుగా కటిక జయరాంను శుక్రవారం కడపలో జరిగిన రాయలసీమ ప్రాంతీయ సమావేశంలో రాష్ట్ర నాయకత్వం ఎన్నుకుంది. రాష్ట్ర అధ్యక్షులు జి.రాంబాబు, ప్రధాన కార్యదర్శి నాదెండ్ల బాబీ, సహాయ కార్యదర్శి యండి జుల్ఫీఖర్ ఆలీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పామర్తి రంగారావు ఆధ్వర్యంలో అనంతపురము జిల్లా ఆడ్ హాక్ కార్యవర్గ కమిటిని ఏర్పాటు చేస్తూ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కమిటిలో జిల్లా అధ్యక్షులుగా కటిక జయరాం, ప్రధాన కార్యదర్శిగా ముడే బొజ్జ నాయక్, ఉపాధ్యక్షులుగా గంటుముక్కల కృష్ణ, కోశాధికారిగా శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరిగా ఇబ్రహీం, ప్రచార కార్యదర్శిగా రమేష్ నాయక్, కార్యవర్గ సభ్యులుగా వెంకటేశ్వర్లు, వెంకటరమణప్ప, ముత్యాలమ్మ, మల్లికార్జునను ఎన్నుకున్నారు. నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

# రాష్ట్ర ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయుడిగా మొహమ్మద్ యాకూబ్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయుడిగా మొహమ్మద్ యాకూబ్ ఎంపికయ్యారు. జిల్లాలోని గార్లదిన్నె పిడబ్ల్యుడి పాఠశాల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఆయనను ఆయన చేస్తున్న అత్యుత్తమ సేవల నేపథ్యంలో ఆయనకు ఉర్దూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆదివారం రాష్ట్ర రాజధాని కేంద్రంలో నిర్వహించనున్న సన్మాన కార్యక్రమం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నయుడు చేతులు మీదుగా ఆయనను ఘనంగా సన్మానించనున్నారు. ఈ సందర్భంగా ఆయనకు నగరంలోని చాందిని మసీదు కమిటీ సభ్యులు మునీర్ భాష, మొహమ్మద్ రఫీ తదితరులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరిన్ని అవార్డులను అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

## మురడి అంజన్నకు ప్రత్యేక పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన మురడి ఆంజ నేయ స్వామి ఆలయంలో కార్తీక మాస రెండో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం నుంచి సుప్రభాత తో మొదలుకొని కుంకుమార్చన, ఆకు పూజ, పుష్పాలంకరణ, మహా నివేదన, వెండి కవచ అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, అర్చక సమైక్యమండలి సభ్యుడు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కి మొక్కులు తీర్చుకున్నారు.

## రైతులను ఆదుకోవాలి..



పామిడి, మేజర్ న్యూస్ : జిల్లాలో అతివృష్టి, అనావృష్టి వల్ల ఖరీఫ్లో రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులను ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి కే మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శు క్రవారం తహసీల్దార్ శ్రీధరమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జిల్లాలో కేవలం 7 మం దలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడం బాధాకరమన్నారు. ప్రకృతి సహకరించదు, ప్రభుత్వమూ ఆదుకోదం టూ మండిపడ్డారు. జిల్లాను పూర్తి స్థాయిలో కరువు జిల్లాగా ప్రకటించాలన్నారు. అలాగే వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ ద్వారా అదనపు పనిదినాలు కల్పించి రూ. 600లకు తక్కువ కాకుండా వేతనం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి ముత్యాలు, ఏపీ రైతు సంఘం మండల అధ్యక్షుడు కే చంద్రమోహన్రెడ్డి, నాయకులు శంకర, మాబు, రంగప్ప పాల్గొన్నారు.

## రేపు మైనారిటీ వెల్ఫేర్ నేషనల్ ఎడ్యుకేషన్ దినోత్సవం

**కదిరి, మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం 9:30 గంటలకు (రేపు) పుట్టపర్తిలోని సాయి సాయి ఆరామం గణేష్ సర్కిల్ నందు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడు కలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముస్లిం పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లింలు, విద్యార్థులు, జిల్లా అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సొంతనిధులతో రహదారిలో ముళ్లపొదలు తొలగింపు..

హిందూపురం మేజర్ న్యూస్: రూరల్ మండల పరిధిలోని కిరికెర పంచాయతీలో గల కిరికెర గేట్ సమీపంలో ఓ రహదారి ఇరు పక్కల ముళ్లపొదలు,పిచ్చి మొక్కల పెరిగి రాకపోకలకు అంతరాయం కలిగిస్తుండేది. రహదారికి ఇరువైపుల ఉన్న ముళ్లపొదలు తొలగించి రాకపోకలకు సౌకర్యం కల్పించాలని పలుమార్లు పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఏమాత్రం ప్రయోజనం లేదని వెంకటరాముడు అనే వ్యక్తి పేర్కొన్నారు.ఈ సమస్య మాజీ సర్పంచ్ రాము దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి శనివారం తన సొంత నిధులతో జెసిబి యంత్రం ద్వారా రోడ్డుకి ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలు పిచ్చి మొక్కలు తొలగించి రాకపోకలు జరిగే విధంగా సహకరించారు. వెంకటరాముడు తో పాటు ఆ ప్రాంత ప్రజలు మాజీ సర్పంచ్ రాము కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాము మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వైసిపి కి చెందిన మహిళ సర్పంచ్ ఆమె భర్త పంచాయతీ అభివృద్ధి కోసం ఏ మాత్రం కృషి చేయడం లేదన్నారు. గతంలో ఇష్ట రాజ్యాంగ ప్రభుత్వ భూముల్లో పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు.పంచాయతీ అభివృద్ధిగాని కనీస మౌలిక సతపాయలు కల్పించడంలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. 2014- 19 మధ్యలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో తాను సర్పంచ్ గా ఉంటూ దాదాపు 5 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలలకే 60 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్ నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు.




# బ్యాంకుల పని వేళలోనే ఏటీఎం సేవలు

## - ఖాతాదారుల గగ్గోలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో స్థానిక బ్యాంకులు ఏర్పాటు చేసిన ఏటీఎంలు బ్యాంకు ల పని వేళలు, పని దినాలలో మాత్రమే సేవలందిస్తున్నాయని, మిగిలిన సమయాల్లో మూతపడటం వలన ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు బ్యాంకు ఖాతాదారులు వాపోయారు. బ్యాంకు పని వేళలతో నిమిత్తం లేకుండా ఖాతాదారులు తమ ఆర్థిక అవసరాలైన నగదు జమ, నగదు బదిలీ చేసుకోవడానికి అన్నివేళలా ఏటీఎంలు పని చేయాల్సి ఉండగా మండల కేంద్రంలోని ఏటీఎంలు కేవలం బ్యాంకుల పని దినా లలో మాత్రమే సేవలందిస్తున్నాయి. బ్యాంకులకు రెండు లేదా మూడు రోజులు సెలవులు వచ్చిన అవి మూతపడి ఉండడం వలన ఆర్థిక లావాదేవీలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఖాతాదారులు తెలిపారు. గతంలో 24 గంటలు ఏటీఎంలో సేవలందించగా ప్రస్తుతం బ్యాంకుల పని దినాలు, పని సమయంలో మాత్రమే సేవలందిస్తున్నయని ,అత్యవసరమైన ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాల్సి వస్తోందన్నారు. వీటికి తోడు సాంకేతిక సమస్యలు, విద్యుత్తు, ఇంటర్నెట్ సరఫరా లో ఏర్పడే అవాంతరాల సమయంలో ఏటీ ఎంలు పనిచేయడం లేదన్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చిన ఫలితం లేదన్నారు. ఖాతాదారుల ఆర్థిక అవస రాలను గుర్తించి అన్నివేళలా ఏటీఎం సేవలు అందించే లా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## జోరుగా తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం



నల్లమాడ, మేజర్ న్యూస్: పుట్టపర్తి నియోజక వర్గంలోని నల్లమాడ మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టిడిపి నాయకులు జోరుగా కొనసాగిస్తున్నారు. శనివారం కుటాల పల్లి ఆటో స్టాండ్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు తో కలిగే ప్రయోజనాలు తో పాటు ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,క్షేత్ర సహాయకులు మంజునాథ్ రెడ్డి. డి హనుమంత్ రెడ్డి అరవింద్ బాబు, సి కుల్లాయప్ప, ఎస్ కేశవరెడ్డి, ఎం. రవికుమార్, డీలర్ సోమశేఖర్ రెడ్డి,ఎల్. గంగులప్ప, డి తిరుమలరెడ్డి, ఎం నరసింహులు, వీర నారప్ప,సి.చిన్న కుల్లాయప్ప, యానిమేటర్ వి మహేంద్ర నాయక్, జి దామోదర్, కుంచపు లక్ష్మీనారాయణ, పొరకలు అభి, ఆటో డ్రైవర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో నేడు మైనాస్వామి పుస్తకావిష్కరణ



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లాలోని ప్రాచీన ఆలయాల చరిత్ర సంస్కృతి ప్రాచీన వైభవాన్ని నేటి తరానికి పరిచయం చేయడం కోసం 'ప్రాచీన ఆలయాల వైభోగం' అనే పుస్తకాన్ని పుట్టపర్తి సాయి ఆరామం లో ఆదివారం నాడు ఆవిష్కరించనున్నట్టు చరిత్రకారుడు మైనా స్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రముఖ శైవ క్షేత్రమైన హేమావతి మొదలుకొని లేపాక్షి వీరభద్రాలయం, పెనుకొండలోని ప్రాచీన శివాలయాలు కాశీ విశ్వేశ్వర, అవిముక్తేశ్వర సన్నిధి,గోరంట్ల మాధవ రాయల గుడి, వానవోలు వానవోలు రంగనాథ స్వామి దేవాలయం, కదిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధి తదితర ఆలయాల గురించి తన పుస్తకంలో వివరించినట్టు ఆయన పేర్కొన్నారు.

హిందూపురం ఎంపీ శ్రీ బీకే పార్థసారథి, సమాచార శాఖ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,దేవాదాయ శాఖ ఉప కమిషనర్ శ్రీ వి శ్రీనివాసరెడ్డి తదితర ప్రముఖులు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన పోతున్నట్టు మైనా స్వామి వివరించారు. కార్యక్రమంలో పుట్టపర్తి పరిసర గ్రామాల ప్రజలు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన



నల్లమాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ, జన జాగృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం నల్లమాడ కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినులకు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జన జాగృతి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు, హెచ్.ఐ.వి ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగో సమాజములో కలిసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖవ్యాధులు, హెచ్.ఐ.ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఏ ఆర్ టి.మందులు, ఏపీఎస్ ఏపీయాప్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 పై అవగాహన కల్పించారు. ఈ ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయులు, జన జాగృతి సిబ్బంది శ్రీవాణి, శిల్పా లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# 16న చలో అనంతపురం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు లో ఎస్సీ వర్గీకరణ ను పోరాటం చేసి విజయవంతం చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఈనెల నవంబర్ -16 న అనంతపురం పర్యటన సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ మండలం ఎస్సీ కాలనీ నుంచి జన సమీకరణ చేయడానికి ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగేంద్రనాథ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్ మాట్లాడుతూ మాదిగ ఉపకులాల జాతులకు వందేళ్ళ బంగారు భవిష్యత్తుకు 30 ఏళ్ళ ఉద్యమ పోరాట ఫలితంగా భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన సంచలన తీర్పు ద్వారా ఎస్సీ వర్గీకరణ సాధించి మొట్టమొదటి ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రానికి విచ్చేయుచున్న అలుపెరగని పోరాట యోధుడు మంద కృష్ణ మాదిగ అపూర్వమైన ఘన స్వాగతం పలకడానికి నల్లమాడ మండలం నుంచి పార్టీలకు, వర్గాలకు అతీతంగా ఐక్యమత్యంతో అనంతపురం నగరంలో విజయోత్సవ ర్యాలీ అనం తరం లలిత కళా పరిషత్ నందు సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ నాయకులు ఎన్. గంగరాజు, ఎన్.రామ్మూర్తి ,ఎం. అంజన్నప్ప, పెద్దప్పయ్య, నరసిం హులు, రామచంద్ర, గంగన్న,నరసింహులు, గంగాద్రి, తిరుపాలు, రామాంజనేయులు, గంగులప్ప, కిరణ్, ధన, పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై దుమ్మెత్తిపోసిన ఉషశ్రీ చరణ్

## - విపక్ష కార్యకర్తల అరెస్టులపై తీవ్ర విమర్శలు



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి లో వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ రాష్ట్రంలో జరుగుతున్న అరెస్టులపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా ఎస్పీ రత్నను కలిసి వినతిపత్రం అందజేశారు. ఉషశ్రీ చరణ్ మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ, ఏకపక్షంగా వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలను టార్గెట్ చేయడం అన్యాయమని ఆమె అన్నారు. టిడిపి సోషల్ మీడియా కార్యకర్తలను వదిలేసి, వ్యక్తిత్వ హననానికి పాల్పడిన వారిని కాపాడుతూ, మా కార్యకర్తలపై నిర్బంధాలు పెడుతున్నారు, అని ఆరోపించారు. రాష్ట్రంలో జరిగిన వరదల కారణంగా కృష్ణా, గోదావరి జిల్లాల్లో జరిగిన నష్టాన్ని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రపంచానికి తెలియజేసినందుకు వైసీపీ కార్యకర్తలను అరెస్టు చేస్తున్నారని పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో కదిరి, పెనుగొండ ప్రాంతాల్లో రాత్రి పూట పోలీసు దాడులు నిర్వహించి వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలను నిర్బంధిస్తున్నారని వాపోయారు. ఈ చర్యల కారణంగా వారి కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ కుటుంబంపై అసభ్యకర పోస్టులు పెట్టిన టిడిపి సోషల్ మీడియా కార్యకర్తల ఆధారాలను కూడా ఎస్పీకి అందించాం. వారికి ఎలాంటి చర్యలు తీసుకోకుండా, మా కార్యకర్తలను మాత్రమే టార్గెట్ చేస్తున్నారని విమర్శించారు. టిడిపి సోషల్ మీడియా కార్యకర్తలపై కూడా అదే విధమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం పాలనలో దారుణ వైఫల్యాలను చూపుతుందని ఉషశ్రీ చరణ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వం కేవలం విపక్షాలను నియంత్రించే రాజకీయ కుట్రలకే పరిమితమైందని, ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, ప్రస్తుతం జరుగుతున్న అరెస్టులను వెంటనే ఆపాలని, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే విధంగా వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియా వేదికగా తమ కార్యకర్తలు న్యాయపరమైన హక్కులు వినియోగిస్తున్నారని, వారి స్వేచ్ఛను హరించడం అన్యాయం అని పేర్కొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలలో సత్తా చాటిన హీనాఫైజా

### - రింక్ టూలో రజతం - రింక్ వన్‌లో కాంస్య పతకంతో మెరిసిన చిన్నారి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని పాతూరుకు చెందిన హీనా ఫైజా రాష్ట్రస్థాయి పోటీలలో తన ప్రత్యేక సత్తాను చాటింది. ఈనెల 6 నుంచి 8 వరకు కాకినాడ కేంద్రంలో నిర్వహించిన 36వ రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలలో అనంతపురం జిల్లా నుంచి రెండు పతకాలు సాధించి తన సత్తాను చాటుకుంది. ఈ సందర్భంగా ఆమె రింక్ టు లో రజత పథకాన్ని సాధించగా, రింక్ వన్ లో కాంస్య పతకం సాధించింది. గత కొన్నేళ్ల నుంచి అనంతపురం జిల్లా నుంచి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించుకుంది. ఈ సందర్భంగా చిన్నారిని చిన్నారిని అత్యంత ప్రతిభ కనబరిచే విధంగా తీర్చిదిద్దిన కోచ్ అంజి, నాగేంద్రాలను పలువురు అభినందించారు.

## అహుడా
## చైర్మన్‌గా టిసి వరుణ్ నియామకం



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కష్టపడి ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ బలోపేతం కొరకు అహిర్నిశలు కష్టపడి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే టికెట్ రేస్ లో ఉండి పొత్తులో భాగంగా టిడిపికి ఎమ్మెల్యే టికెట్ను వదులుకొని టిడిపి ఎమ్మెల్యే విజయం కొరకు కష్టపడిన ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టీసి వరుణ్‌ను శనివారం హిందూపురం అనంతపురం అహుడ చైర్మన్గా ప్రకటించిన నందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కి, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు, హిందూపురం నియోజకవర్గం చిలమత్తూర్ జనసేన పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

## సభ్యత్వ నమోదును
# మరింత వేగవంతం చేయండి..

### - సభ్యత్వ నమోదు వలన ప్రయోజనాల గురించి వివరించండి..
### - పార్టీ శ్రేణులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన...
### - స్వగ్రామం వెంకటాపురంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం..



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. శనివారం తన స్వగ్రామం రామగిరి మండలం వెంకటాపురంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థులతో దగ్గరుండి సభ్యత్వ నమోదును చేయించారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేయించుకోవడం వలన కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. ఇప్పటికే మనకు ఓటు వేసిన వారి వద్దకు వెళ్లి టీడీపీ చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించాలన్నారు. అలాగే సభ్యత్వ నమోదు తీసుకుంటే 5లక్షల వరకు బీమా సౌకర్యం, ఎవరైనా అనుకోకుండా మరణిస్తే మట్టి ఖర్చులకు పదివేలు, కుటుంబ పెద్దకు ఇబ్బంది కలిగితే వారి పిల్లల చదువులు, ఉద్యోగాల బాధ్యత ఎన్టీఆర్ట్ ట్రస్టు తీసుకుంటుందన్న అంశాల గురించి వివరించాలన్నారు. మనం అనుకున్న లక్ష్యం చేరుకునే విధంగా సభ్యత్వ నమోదులో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ప్రతి ఒక్కరూ దీనిని బాధ్యతగా తీసుకోవాలని సునీత అన్నారు.

## తెదేపాలో చేరిన పలువురు నాయకులు

### - ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల



మడకశిర మేజర్ న్యూస్: నియోజకవర్గ వ్యాప్తంగా తెదేపా పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతుంది. అందులో భాగంగా మండల పరిధిలోని కదిరేపల్లి గ్రామానికి చెందిన పలువురు వైసీపీ పార్టీ నాయకులు పార్టీని వీడి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో శనివారం తెదేపా పార్టీలో చేరారు. ఆర్ అండ్ బి వసతిగృహంలో కదిరేపల్లి పంచాయతీ కంబాలపల్లి గ్రామాలకు చెందిన వైస్ చైర్మన్ గోపాల్ నాయక్, తిప్పే నరసప్ప తో పాటు దాదాపు 50 కుటుంబాలు. తెదేపా పార్టీలోచేరారు. పార్టీలోకి చేరిన నాయకులను సాదరంగా ఆహ్వానిస్తూ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ అలానే వారికి అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే రాజు, గుండుమల తిప్పేస్వామి,వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## భక్తులతో నిండిన శ్రీవారి ఆలయం

కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఆవరణ శనివారం భక్తులతో కిటకిటలాడింది. కార్తీక మాసం సందర్భంగా పెద్ద ఎత్తున మహిళా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయ ధ్వజస్తంభం ముందు ప్రమిదలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. కార్తీక మాసం సందర్భంగా కర్ణాటక ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడం.. ఆపై స్వామి వారికి మొక్కుబడులు, తలనీలాలు సమర్పించడం జరిగింది. స్వామివారి దర్శనానికి భక్తులు తరలిరావడంతో క్యూ లైన్ అన్నీ నిండిపోయాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో అధికారులు చర్యలు తీసుకున్నారు. నిత్య అన్నదాన సత్రం నందు భక్తులకు భోజన సౌకర్యం కల్పించారు. ఆలయావరణమంతా గోవిందా నామస్మరణలతో మార్మోగింది.



# ఆర్టీసీ ఉద్యోగులకు నగదు,ప్రశంసా పత్రాలు పంపిణీ..

**-డిపో మేనేజర్ సత్యనారాయణ.**



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ ఆదాయ అభివృద్ధికి కృషిచేసిన, ప్రతిభ ఘనపరిచిన ఆర్టీసీ ఉద్యోగులకు నగదు, ప్రశంసా పత్రాలను డిపో మేనేజర్ సత్యనారాయణ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్టోబర్-2024 లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన కండక్టర్లు డ్రైవర్లు గ్యారేజ్ సిబ్బందికి తన చేతుల మీదుగా నగదు ప్రశంసా పత్రాలను అందజేశారు ప్రతి ఒక్కరూ రాబోయే రోజులలో మరింత పోటీ తత్వముతో పనిచేసి, ఆర్టీసీ డిపోకు మంచి గుర్తింపు తేవాలని తెలిపారు. అంతేకాకుండా ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ గౌరవంగా ఉండాలని, తదుపరి కేఎంపిఎల్ పెంచి డిపో అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని వారు తెలిపారు. అనంతరం ప్రతిభ కనపరిచిన ఎనిమిది మంది ఆర్టీసీ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో ఇరమై (576977 కండక్టర్ ),నరసింహులు(576444 కండక్టర్),జివిఆర్ రెడ్డి (550140 కండక్టర్ ),నాగరాజు(408166 కండక్టర్),యన్ నరసింహులు ( 575754 కండక్టర్ ),పి పోలేరప్ప (408421 డ్రైవర్ ),వి ఆంజనేయులు (577005 డ్రైవర్ ),ఏ ఏ నారాయణ (408915 డ్రైవర్ ) కలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు శ్రీరాములు, జిపి రెడ్డి, నాగ శేఖర్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

# పోస్ట్‌ఆఫీస్‌లో ఎన్పీసీఐ యాక్టివేషన్‌కు ప్రత్యేక శిబిరాలు..

**-ప్రజలందరూ వినియోగించుకోవాలి..**
**బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మహేష్ కుమార్**



**రామగిరి మేజర్ న్యూస్:** తపాలా శాఖ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా గ్రామ వార్డు సచివాలయ స్థాయిలో ఈనెల 15వ తేదీ వరకు ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకుతో కొత్త ఖాతాలను తెరవడం ఆధార్ లింకేజ్ ని సులభతరం చేయడానికి ప్రత్యేక క్యాంపులను లబ్ధిదారుల కోసం నిర్వహించనున్నట్లు ధర్మవరం ఇన్స్పెక్టర్ రాజేష్ తెలిపారు. శనివారం రామగిరి మండలంలోని పేరూరు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మహేష్ కుమార్ ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ప్రయోజనాలు పొందేందుకు లబ్ధిదారులు బ్యాంకు మరియు తపాల శాఖ ఖాతాలకు ఎన్ పి సి ఐ లింకును యాక్టివేషన్ చేయించుకోవాలని తెలిపారు .చాలామంది లబ్ధిదారులు ఎన్పీసీఐ ద్వారా ఆధార్ అనుసంధానం చేసుకోకపోవడం వల్ల వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని కావున ప్రజలందరూ మీ దగ్గరలోని తపాల కార్యాలయం కు వెళ్లి మీ మీ ఖాతాకు ఎన్ పి సి ఐ లింకు చేయించు కోవాలని ఖాతా లేనివారు తపాలా కార్యాలయంలో ఖాతా తెరిస్తే మూడు రోజులలో ఎన్ పి సి ఐ యాక్టివేషన్ జరుగుతుందని ఆయన తెలిపారు. కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు అలాగే పోస్ట్ ఆఫీస్ లో చిన్న మొత్తాల పొదుపులు, గాగ్ పాలసీ, గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ మొదలైన సేవలు అన్నిటిని అందిస్తాయని ఆయన తెలిపారు.

# 4 రోజుల్లోనే దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 5వ తేదీన ధర్మవరం మండలం గొట్లూరు గ్రామం ఎస్సీ కాలనీలో నివాసముంటున్న సాకే ఓబులమ్మ ఇంట్లో బీగాన్ని పగలగొట్టి ఒక బంగారు నెక్లెస్, బంగారు గణేష్ డాలర్, బంగారు చైను, నాలుగు జతల కమ్మలు, అందులో రెండు జతల రాళ్ల కమ్మలు, రెండు జతల సాదా కమ్మలు, మూడు జతల బంగారు మాటీలు, మూడు రాళ్ల బంగారు ఉంగరాలు, ఒక చిన్న బంగారు ఉంగరం కలిపి 6.5 తులాల బంగారం నగలను దొంగలు దోచుకుని వెళ్లారు. ఈ కేసును చాలెంజ్గా తీసుకున్న రూరల్ పోలీసులు నాలుగు రోజుల్లోనే చేదించడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై శ్రీనివాసులు విలేకరులతో మాట్లాడుతూ 10 సంవత్సరాల క్రితం ఫిర్యాది తన పెద్ద కూతురు పుష్పాంజలి కి ధర్మవరం టౌన్ ఇందిరమ్మ కాలనీకి చెందిన చందమామ రవికిచ్చి వివాహం జరిపించడం జరిగిందని, పెళ్లయిన మూడు సంవత్సరాలు ఇద్దరు సంసారం చక్కగా కొనసాగిందని, అనంతరం ఇద్దరి మధ్య గొడవల కారణంగా విడిపోవడం జరిగిందన్నారు. అప్పటినుండి ఫిర్యాదు కూతురు పుట్టింట్లో ఉంటున్నదని ఫిర్యాదు అల్లుడు రవి చెడు వ్యసనాలు అలవాటు పడి, గత కొన్ని రోజుల క్రితం నుండి దొంగతనాలు చేద్దామని నిర్ణయించుకుని ఈనెల 5వ తేదీ రవి తన కూతురికి ఆరోగ్యం బాగాలేదని తెలిసి, చూడడానికి గొట్లూరు గ్రామానికి వచ్చాడు అని, ఫిర్యాది ఇంట్లోని వారు ఎవరు పనుల నిమిత్తం వారు వెళ్లిపోగా ఫిర్యాదు ఒక్కటే ఇంట్లో ఉండి తను కూడా పనిమీద ఇంటి వాకిలికి బీగం వేసి వెళ్లిపోవడం జరిగిందన్నారు. ఇదే అదునుగా చేసుకొని మెల్లగా రవి ఇంటిబిగాన్ని పగలగొట్టి బీరువాలో ఉన్న పై తెలిపిన బంగారు ఆభరణాలు దొంగతనం చేయడం జరిగిందని, అటు తర్వాత పారిపోవడం జరిగిందని తెలిపారు. ఈనెల 8వ తేదీ సాయంత్రం నాలుగున్నర గంటలకు నాగలూరు గ్రామంలోని బస్ స్టాప్ వద్ద ముద్దాయిని అరెస్టు చేసి, అతని వద్ద నుండి దొంగలించిన సొమ్మును స్వాధీనం చేసుకొని, కోర్టుకు పంపడం జరిగిందని తెలిపారు. ముద్దాయి చందమామ రవి పట్టణములోని ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్నాడని తెలిపారు. ఈ కేసు విషయంలో ఎస్పీ రత్న ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీనివాసులు సిఐ ప్రభాకర్ ఎస్ఐ శ్రీనివాసులు సిబ్బందిని అభినందించారు. ఈ కేసును నాలుగు రోజుల్లో చేదించడం పట్ల రూరల్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# పాలసముద్రంలో టిడిపి సభ్యత్వ నమోదు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయతీ కేంద్రంలో రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం మరియు చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బాగంగా పాలసముద్రం గ్రామంలో ఇంటింటి వెళ్లి సభ్యత్వ నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర వాల్మీకి బోయ సాధికారత సమితి స్టేట్ మెంబర్ బెల్లాలచెరువు చంద్ర మరియు మనోహర్ (క్లస్టర్ ఇంచార్జ్) కె.జయచంద్ర రెడ్డి, అశ్వర్థ నారాయణ, ఈడిగా క్రిష్ణ, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు ఇంటివద్దకే రేషన్ సరుకులు అందించిన డీలర్లు



**శింగనమల,మేజర్ న్యూస్ :**శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు శింగనమల గ్రామ పర్యటనలో రేషన్ డీలర్లు మానవత్వంతో నడవలేని వృద్ధులకు ప్రభుత్వం అందించే నిత్యవసర సరుకులు ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వాలని సూచించడంతో ఎమ్మెల్యే సూచనలను పాటిస్తూ పలువురు డీలర్లు శింగనమల మండల కేంద్రంలో నడవలేని స్థితిలో మంచం మీదే ఉన్న వృద్ధురాలు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ డీలర్ మసూద్ వలి రేషన్ బియ్యం సరుకులు అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు ఎన్ శంకర్ నారాయణ పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటర్ నమోదుకు 26 దరఖాస్తులు



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** లేపాక్షి మండల వ్యాప్తంగా శనివారం నిర్వహించిన ప్రత్యేక హెూటరు నమోదు కార్యక్రమానికి 26 దరఖాస్తులు వచ్చినట్లు ఇన్చార్జ్ తహశీల్దార్ కుమార్ స్వామి రెడ్డి తెలిపారుజ అందులో భాగంగా ఫారం 6- కు14 దరఖాస్తులు, ఫారం 7- కు దరఖాస్తులు, 8 ఫారంకు నాలుగు దరఖాస్తులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు పాల్గొన్నారు.

# స్వార్థ, రాజకీయ ప్రయోజనాల కోసం సంఘాన్ని తాకట్టుపెడుతున్న వ్యక్తులను నమ్మొద్దు

## - ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు డి. శ్రీకాంత్‌రాజు, జి.ఆస్కారరావు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉద్యోగులు పైసాపైసా ఖర్చుపెట్టి శ్రమించి నిర్మించుకున్న సంఘాన్ని... తన స్వార్థ,రాజకీయ ప్రయోజనాల కోసం తాకట్టుపెడుతూ... ప్రభుత్వానికి భజన చేస్తున్న కెఆర్ సూర్యనారాయణ కుతంత్రాలు, కుయుక్తులను ప్రభుత్వ ఉద్యోగులు గమనించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ) రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ధర్మాల శ్రీకాంత్‌రాజు, జి.ఆస్కార రావు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని ఉపాధ్యాయ భవన్‌లో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు శ్రీకాంత్‌రాజు, జి.ఆస్కారరావు హాజరై మాట్లాడుతూ ఎంతో మంది ఉద్యోగులు పైసాపైసా ఖర్చుపెట్టి ఏర్పాటు చేసుకున్న సంఘం ఆంధ్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజీఈఏ) అన్నారు. ఇలాంటి సంఘం పేరు పెట్టుకుని ఓ వ్యక్తి నాతో కలసి రండి అద్భుతాలు సృష్టిస్తానని ఉద్యోగులను నమ్మబలికి, ప్రభుత్వాలు మారే సమయంలో ఏ ఎండాకు ఆ గొడుగు పడుతూ కేవలం తన వ్యక్తిగత ఎదుగుదల కోసం, స్వార్థప్రయోజనాల కోసం మాత్రమే అధికారంలో ఉన్న ప్రభుత్వానికి భజన చేస్తూ,తన రాజకీయ అవాసం కల్పిస్తే చాలు అన్న దోరణితో వ్యవహరిస్తున్న వ్యక్తి కెఆర్ సూర్యనారాయణ అన్నారు. సంఘాన్ని అన్ని ప్రభుత్వ శాఖ ఉద్యోగుల శ్రమతో ఏపీజీఈఏ నిర్మితమైందని, ఉద్యోగ సంఘం రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని,ఈ సంఘాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులపై ఉందని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్లు, సంఘం నాయకులు పేర్కొన్నారు.



### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగుల సంఘం అనంతపురము జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు డి.శ్రీకాంత్‌రాజు, జి.ఆస్కారరావు ఆధ్వర్యంలో అనంతపురము జిల్లా నూతన కార్యవర్గాన్ని ఉపాధ్యాయ భవన్‌లో గురువారం జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పాటిల్ విజయ్‌భాస్కర్‌రెడ్డి (రెవిన్యూ), జిల్లా కార్యదర్శిగా జూపల్లి రమణకుమర్ ,కోశాధికారిగా లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా కె. వెంకటేసులు,ఏ.గోవిందు, జె.చంద్రకాంతరావు,ఎం.జయరామిరెడ్డి, ఉప కార్యదర్శులుగా శ్రీనివాస్,బాబానూరుద్దీన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంత నగర కార్యవర్గాన్ని ఏకగీ్రవంగా ఎన్నుకు న్నారు. నగర అధ్యక్షులుగా బి.పెద్దన్న, కార్యదర్శిగా జిలాన్‌బాషా, ఉపాధ్యక్షులుగా పార్థసారథి,సి.వెంకటనారాయణ, అంజి, రాజు నాయక్,ఉప కార్యదర్శులుగా ఎం.రామాంజినేయులు, ఎస్.ఓబుళపతి లను ఎన్నుకున్నారు.



# నగరంలో సత్యసాయిబాబా నగర సంకీర్తన

## 99 వ జయంతి వేడుకలలో నగరవాసులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని పాతూరులో శ్రీ పుట్టపర్తి సత్యసాయి బాబా 99 వ జయంతి వేడుకల సందర్భంగా నగరంలో నగర సంకీర్తన ముగిం పు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. 99 వ జయంతి వేడుకలలో భాగం గా 99 రోజులపాటు పుట్టప ర్తి సాయిబాబా విగ్రహాన్ని నగరంలో నగర సంకీర్తన నిర్వహించడం జరిగిందని వారి భక్తులు తెలియజేశారు. ఈనెల 23వ తేదీన పుట్టపర్తి లో జరిగే జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకున్నామని వారు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా 99 రోజులపాటు అనంతపురం నగరంలో విజయవంతంగా నగర సంకీర్తనను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు

# హక్కు లేని భూమిని అమ్మారు..

## - న్యాయం చేయాలని కోరుతున్న బాధితుడు...

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 115-1aలో 10 సెంట్ల భూమిని హక్కు లేని ఇద్దరు వ్యక్తులు తనకు అమ్మారని గాదికుంట శివకేశవ అనే వ్యక్తి పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వివరాలలోకి వెళితే ధర్మవరం రూరల్ మండల పరిధిలోని పోతుల నాగేపల్లి గ్రామానికి చెందిన గాది కుంట శివకేశవ అనే వ్యక్తికి శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏఆర్ కానిస్టేబుల్ గా పనిచేసే సాకే శివయ్య , పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి తండాకు చెందిన రమావత్ చెన్నకేశవ నాయక్ అనే వ్యక్తులు సర్వే నంబర్ 115-1a లో 10 సెంట్ల భూమిని అమ్మారు. సెంటు భూమి ధర 2.40 లక్షల ప్రకారం 10 సెంట్లకు గాను అడ్వాన్సుగా సాకే శివయ్య అనే వ్యక్తి తన నుంచి 20 లక్షల రూపాయలు తీసుకున్నారని, అడ్వాన్స్ తీసుకున్న శివయ్య తనకు భూమిని రిజిస్టర్ చేయించకుండా నాలుగు నెలల తర్వాత పుట్టపర్తి మండలంలోని బ్రాహ్మణపల్లికి చెందిన చెన్నకేశవ నాయక్ ద్వారా తిరిగి అగ్రిమెంట్ చేయించాడన్నారు. తొలత శివయ్య చెన్నకేశవ నాయక్ ద్వారా భూమిని కొనుగోలు చేసినట్టు 2022 మార్చి 24వ తేదీ అగ్రిమెంట్ చూపించి, చెన్నకేశవ నాయక్ ద్వారా భూమిని రిజిస్టర్ చేయిస్తానని నమ్మ పలికి తిరిగి తన నుంచి నాలుగు లక్షల రూపాయలు తీసుకున్నారన్నారు. దాదాపు 24 లక్షల రూపాయలను తీసుకున్న ఇద్దరు మరో రెండు లక్షల రూపాయలు పెంచి సర్వే నంబర్ 118-5 లో 12 సెంట్లు భూమిని తన పేరిట ఈ ఏడాది జనవరి 8వ తేదీ తిరిగి అగ్రిమెంట్ చేయించారన్నారు.

తన తండ్రి గాదిగుంట రామకృష్ణ కు కానిస్టేబుల్ సాకే శివయ్య తండ్రి సాకే పెద్దన్నకు స్నేహితుడు అయినందువల్ల, నమ్మకంతో సాకే శివయ్యకు డబ్బులు ఇచ్చినట్టు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. అసలు విషయానికొస్తే ఆ సర్వే నంబర్ ల లోని భూములలో సాకే శివయ్యకు, రమావత్ చెన్నకేశవ నాయక్ కు ఎలాంటి హక్కులు లేవని తన పరిశీలనలో తెలిసిందన్నారు. వీరిద్దరికి భూమికి సంబంధించి ఎలాంటి హక్కులు లేవని తెలుసుకున్న తర్వాత తన డబ్బులు వెనక్కు ఇవ్వాలని, లేదా భూమిని ఇప్పించాలని గత కొన్ని నెలల నుంచి వారి చుట్టూ తిరుగుతున్న కాలయాపన చేస్తున్నారని బాధితుడు వాపోయారు. పోలీస్ అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# అక్రమ మద్యంపై పోలీసుల ఉక్కుపాదం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం విక్రయంపై పోలీసులు దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సిఐ సత్యనారాయణ తెలిపారు. అనంతపురం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, అనంతపురం పరిధిలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ జయనాథ్ రెడ్డి మరియు అనంతపురం ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ. కృష్ణారెడ్డి దాడులు చేయగా అనధికారిక మద్యం అమ్మకాల పై దాడులు చేయగా అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి క్రాస్ వద్ద తాడిమర్రి మండలం చిన్న కొండయ్య గారి పల్లి గ్రామానికి చెందిన కొంక మల్లికార్జున మరియు బి.ఆదినారాయణ అను ఇద్దరు వ్యక్తులు 15 బాటిళ్లు (180 ) ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీ మరియు 15 బాటిల్లు (180 ) ట్రాఫికాన బ్రాందీ మొత్తం 30 డ్యూటీ పెయిడ్ లిక్కర్ హోండా సిబి షైన్ ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా వారిని అరెస్టు , ద్విచక్ర వాహనం సీజ్ చేయడం జరిగింది అని తెలిపారు.

# 12 నుంచి ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు

## - తహశీల్దార్ నారాయణస్వామి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీ కేంద్రంలోనూ 12 నుంచి 27 వరకు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ నారాయణస్వామి తెలిపారు. ఈ గ్రామ సభలో గ్రామ ప్రజలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, రాస్తా, మౌలిక వసతులు కల్పన వంటి గ్రామ సమస్యలు, రైతులు ఎదుర్కొనే భూమి సమస్య రాస్తా సమస్యలు వంటివి, రేషన్ కార్డు వెబ్లాంట్ తదితర సమస్యలపై ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించడం జరుగుతుందని వాటిని పరిష్కారానికి ఉన్నతాధికారులకు నివేదికలు పంపడం జరుగుతుందని తెలిపారు.

# 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**పరిగి మేజర్ న్యూస్ :**మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అన్నీ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు నమోదుపై ఈనెల 9 మరియు 10 తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు తహశీల్దారు హసీనా సుల్తానా తెలిపారు. ప్రతీ ఒక్క ఓటరు తమ ఓటు వివరాలు బిఎల్ఓల వద్ద సరిచూసుకోవాలని చెప్పారు. చేర్పులు, మార్పులు ఉంటే ఈ 2రోజుల్లో సరిచేసుకొనే అవకాశం ఉన్నట్లు తెలిపారు.

# ఓటరు నమోదు స్పెషల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

## - తహసిల్దార్ రామనాథ్ రెడ్డి



అమడగూరు, మేజర్ న్యూస్: భారత ఎన్నికల కమిషన్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు మండలంలో శని ఆదివారాల్లో రెండు రోజులపాటు ఓటర్ల నమోదుకు ప్రతి పోలింగ్ బూత్ వద్ద బిఎల్ఓ అధికారులు ఓటరు నమోదు చేసుకుంటారని తహసిల్దార్ రామనాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని మహమ్మదాబాద్, కసముద్రం, కొట్టు వారి పల్లి లతో పాటు పలు బూతులను తహసీల్దార్ రామనాథరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రామనాథరెడ్డి మాట్లాడుతూ 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ, యువకులు నూతనంగా ఓటరు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. మండలం లో 18 సంవత్స రాలు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కు నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మహేశ్వరరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, బూత్ స్థాయి అధికారులు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

# 11న మైనారిటి సంక్షేమ, జాతీయ విద్య దినోత్సవం

## - జిల్లా మైనారిటి సంక్షేమ శాఖ ఏడి రామసుబ్బారెడ్డి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు,దేశ మొదటి విద్యాశాఖమంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 11న నగరంలో మైనారిటి సంక్షేమ, జాతీయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనారిటి సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామసుబ్బారెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11న ఉదయం 10 గంటలకు క్లాక్ టవర్ వద్ద ఉన్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు, 11 గంటలకు జిల్లా పరిషత్ హాలులో అబుల్ కలామ్ చిత్రపటానికి మైనారిటి నాయకులు, ప్రజలతో పూలమలలతో నివాళులర్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, ముస్లీం మతపెద్దలు, కులమతాలకు అతీతంగా జిల్లా ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని జిల్లా మైనారిటి సంక్షేమ శాఖ ఏడి రామసుబ్బారెడ్డి పిలుపునిచ్చారు.

# వ్యక్తిపై దాడి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని బళ్లారి బైపాస్ రోడ్డులో ఉన్న పైపుల ఫ్యాక్టరీ వద్ద వ్యక్తిపై గాజు వస్తువుతో దాడి చేసి గాయపరిచిన సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఈ సంఘటనలో కంబదూరు మండలంలోని తిప్పేపల్లి గ్రామానికి చెందిన సాకే ఓబులేషు అనే వ్యక్తిపై పైపుల ఫ్యాక్టరీ యజమాని తీవ్రంగా గాయపరిచాడు. పైపులను కొనుగోలు చేసేందు కు వారు వచ్చారు. పైపుల విషయంలో బేరసారాలు మాట్లాడుతుండగా ఒక్కసారిగా కోపానికి గురైన పైపుల ఫ్యాక్టరీ యజమాని టేబుల్ మీద ఉన్న గాజు వస్తువుతో అతని తలపై బాదాడు. దీంతో ఒక్కసారిగా తీవ్ర రక్తస్రావం కావడంతో అతనిని హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# టీకాలతోనే ఆరోగ్యం..

**– నవంబర్ 10న అంతర్జాతీయ రోగనిరోధక దినోత్సవం**

**– డాక్టర్. ఏ. మహేష్ కన్సల్టెంట్ పీడియాట్రిషన్ కిమ్స్ సవీర, అనంతపురం**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పసిపిల్లల నుండి చిన్నారుల వరకు వారికి వచ్చిన జబ్బులపై, ఇతర సమస్యలపై నిర్లక్ష్యం చేయకూడదు అని కిమ్స్ సవీరా ఆసుపత్రి కన్సల్టెంట్ పీడియాట్రిషన్ డాక్టర్ ఏ మహేష్ తెలిపారు. వారికి సకాలంలో టీకాలు (వ్యాక్సిన్లు) వేయించడం ద్వారా కావాల్సిన వ్యాధి నిరోధక శక్తిని పొందగలుగుతారు. చిన్నపిల్లల్లో టీకాలు చాల కీలకమైన పాత్ర వహిస్తాయి. రోగనిరోధక శక్తి పెంచడానికి ఈ టీకాలు చాలా ఉపయోగపడుతాయి. స్థానికంగా ప్రజల్లో అవగాహన లేకపోవడం వల్ల ఈ టీకాల మీద ప్రజల్లో అనేక అపోహాలు ఉన్నాయి. టీకాలు వేయడం ద్వారా చిన్నపిల్లలు బలహీనప డుతారు, వ్యాధులు వ్యాప్తి చెందుతాయనే అనుమానాలు ఉన్నాయి. టీకాలు వేయడం ద్వారా చిన్న పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు. పోలియో, ఇతర అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉంటాయి. ప్రజల్లో ఈ టీకాల గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం నవంబర్ 10వ తేదిన వరల్డ్ ఇమ్యునైజేషన్ డే ని నిర్వహిస్తారు. ఈ రోజున ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ప్రజలకు టీకాల మీద అవగాహన పెంచడానికి వివిధ కార్యక్రమాలు చేపడుతారు. ఈ సంవత్సరం "ప్రతిఒక్కరికి సాధ్యమే , టీకాలు అందరికీ అందాలి." అనే థీమ్ తో ముందుకు వెళ్తున్నారు. ఈ టీకాలు రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని అరికట్టడంలో సహాయపడతాయి. పిల్లలందరికీ వ్యాక్సిన్ వేయండి. మనం వ్యాక్సిన్ తీసుకున్నప్పుడు, అది మనల్ని మాత్రమే కాకుండా మన చుట్టూ ఉన్న వ్యక్తులను కూడా రక్షిస్తుంది, ఎందుకంటే మనం వ్యాధిని వ్యాప్తి చేయదు.

ఈ టీకాల సహాయంతో అనేక ప్రాణాంతక అంటు వ్యాధుల ప్రాబల్యాన్ని, స్మాల్ పాక్స్‌ను తగ్గించగలిగాం. అంతేకాకుండా ఈ ప్రపంచం నుండి పోలియోను నిర్మూలించే అంచున ఉన్నాము.

టీకాలు వేసుకునేలా ప్రజలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలు, గ్రామాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా చాలా వరకు వ్యాక్సిన్‌లను ఉచితంగా అందజేస్తున్నారు. టీకాలను సాధారణ ప్రజలకు ఉపయోగించే ముందు వాటి భద్రత కోసం టీకాలు చాలా రకాలుగా పరీక్షించబడతాయి. నొప్పి, జ్వరం వంటి దుష్ప్రభావాలు చాలా తక్కువగా ఉంటాయి, ఇవి కొన్ని రోజుల్లో తగ్గుతాయి. కానీ ఈ టీకాలు ప్రాణాంతక వ్యాధుల నుంచి మనల్ని రక్షిస్తాయి. పోలియో, క్షయ, కోరింత దగ్గు, ఇతర అంటు వ్యాధుల నుండి రక్షిస్తాయి. పిల్లలకి దగ్గు లేదా జలుబు ఉంటే టీకాలు వేయడానికి చింతించకండి. పిల్లల మరియు మొత్తం సమాజం యొక్క ఉజ్వల భవిష్యత్తు కోసం, ప్రతి బిడ్డకూ టీకాలు వేయించండి.

# 13న శింగనమల చెరువులో తెప్పోత్సవ కార్యక్రమం..

**– ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు**

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని శ్రీ రంగరాయల చెరువులో ఈనెల 13వతేదీ బుధవారం తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు శింగనమలకు చెందిన వేద పండితులు సుబ్బరంగయ్య స్వామి శాస్త్రి తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో తెప్పోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఆయన తెలియజేశారు. శింగనమల గ్రామ ప్రజలు, మండల ప్రజలు,ఆయకట్టు రైతులు,పలు ఆలయాల కమిటీ సభ్యులు,దేవాదాయ శాఖ , ఎండోమెంట్ శాఖ ఆధ్వర్యంలో తెప్పోత్సవం కార్యక్రమం జయప్రదం చేయవలసినదిగా కోరారు. కార్తీక మాసంలో తెప్పోత్సవ కార్యక్రమం గత శతాబ్దాల కాలం నుంచి నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలియ జేశారు. ఇప్పటికే తెప్పోత్సవం కార్యక్రమాలకు అవసరమైన ఏర్పాట్లను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, టిడిపి సీనియర్ నాయకులు బండారు లీలావతి, రవికుమార్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కార్తీక మాసంలో నిర్వహించే తెప్పోత్సవ కార్యక్రమం ఆరోగ్యానికి కూడా ఎంతో శుభప్రదం అని తెలియజేశారు. కార్తీక మాసంలో కార్తీక స్నానం ఆచరించడం, దీపం వెలిగించడం ఎంతో శుభప్రదమని తెలియజేశారు. కార్తీక మాసం అందరికీ ఎంతో శుభప్రద



మని అందుకే ఈ మాసంలో ఎంతోమంది అయ్యప్ప స్వామి, శివమా లలు, వివిధ స్వాముల మాలలు వేస్తారని తెలియజేశారు. తెప్పోత్సవం లో భాగంగా గోల్కొండ వెంకటరమణ స్వామి, దుర్గాంజనేయస్వామి, షిరిడి సాయినాథ , శ్రీ సీతా రాములు,శివపార్వతులు, నగరేశ్వర స్వామి విగ్రహాలు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలియజేశారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందని ఈ పూజా కార్యక్రమంలో రైతులు, ప్రజలు అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన తెలియజేశారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**తనకల్లు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు శనివారం మండల తెలుగు యువత అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వం కార్యక్రమాన్ని కొనసాగించారు. అందులో భాగంగా మండలం లోని దిగువతొట్లిపల్లి పంచాయతీలోని పెద్ద ఎత్తున సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. కుటుంబాలకు భరోసా ఉండాలంటే తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవాలని ఆయన సూచించారు. దేశంలో ఏ పార్టీ కూడా 5 లక్షల వరకు బీమా ఇవ్వడం లేదని, కేవలం తెలుగుదేశం పార్టీ మాత్రమే ఎవరైనా ప్రమాదంలో చనిపోతే ఆ కుటుంబానికి అందజేస్తుందని వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు, షేక్ మహబూబ్, పురుషోత్తం రెడ్డి, మబ్బు అనిల్ కుమార్ రెడ్డి, సుబ్బారెడ్డి, నీలకంఠారెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, వేమ నారాయణ, మనోజ్ రెడ్డి ,నరసింహులు, హరిష్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ఎమ్మెల్యే

**– యాదవ కాలనీ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రాజు**

**మడకశిర మేజర్ న్యూస్ :** స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే రాజు ప్రజా సమస్యలను పరిష్కారం చేసే విధంగా అడుగులు వేస్తూ, శనివారం పట్టణంలో పలు కాలనీలు తిరుగుతూ ప్రజా సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పట్టణ పంచాయతీ పరిధిలోని రెండవ వార్డుకు చెందిన యాదవ కాలనీలను ఆయన శనివారం ఉదయం పర్యటించారు. అందులో భాగంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కాలనీలో ప్రధాన సమస్యలైనా సిసి రోడ్లు, ఎలక్ట్రిక్ బల్బులు, తాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు ఆయనకు తెలిపగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ, సమస్యలను మూడు రోజుల్లో పరిష్కరిస్తామని వారికి ఆయన హామీ ఇచ్చారు. అనంతరం అధికారులతో ఆయన మాట్లాడుతూ కాలనీవాసుల సమస్యలను మూడు రోజుల లోపు పరిష్కరించే విధంగా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, కాలనీవాసులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అహుడా చైర్మన్ టిసి వరుణ్‌కు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు

**కష్టానికి తగ్గ గుర్తింపు దక్కిందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

**అహుడాకు వన్నె తీసుకుని రావాలని ఆకాంక్ష**

**– ఆర్టీసీ రీజనల్ ఛైర్ పర్సన్ పూల నాగరాజుకు దగ్గుపాటి శుభాకాంక్షలు**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం–హిందూపురం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ స్థానాన్ని దక్కించుకున్న టీసీ వరుణ్ కు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం కూటమి ప్రభుత్వం ఏపీలో 59 మందికి నామినేటెడ్ పదవులను ప్రకటించింది. ఇందులో భాగంగానే అనంతపురం జిల్లా అధ్యక్షుడు టీసీ వరణ్ కు అహుడా ఛైర్మన్ పదవి దక్కింది. దీనిపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా వైసీపీ ప్రభుత్వం పై అనేక పోరాటాలు చేస్తూ.. ప్రజల పక్షాన నిలబడిన వరుణ్ కు మంచి గుర్తింపు దక్కిందన్నారు. ఆయన ఎన్నికల్లో కూడా తన గెలుపుకు ఎంతో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. మంచి మనిషి, ప్రజల పక్షాన నిలబడే తత్వం ఉన్న వరుణ్ అహుడా పదవికి వన్నె తెచ్చే విధంగా పని చేస్తారని దగ్గుపాటి ఆకాంక్షించారు. మరోవైపు రాయదుర్గం ప్రాంతానికి చెందిన జడ్పీ మాజీ ఛైర్మన్ పూల నాగరాజుకు ఆర్టీసీ రీజనల్ ఛైర్ పర్సన్ పదవి రావడంపై దగ్గుపాటి సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ కోసం సుదీర్ఘకాలంగా పని చేస్తున్న పూల నాగరాజు సేవల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తించి.. ఈ పదవి ఇచ్చారన్నారు. ఆయన ఆర్టీసీకి మెరుగైన సేవలు అందిస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమలను సన్మానించిన విలేకరుల బృందం

**– టిటిడి బోర్డు పాలకమండలి సభ్యుడు**

**ఎమ్మెస్ రాజుకు శుభాకాంక్షలు**

**మడకశిర, మేజర్ న్యూస్ :** ఇటీవలే నూతనంగా టీటీడీ బోర్డు మెంబర్ గా ప్రమాణ స్వీకారం చేసి మడకశిరకు వచ్చిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండు మల ను మడకశిర మీడియా బృందం శనివారం ఘనంగా సన్మానించారు.స్థానిక పట్టణం లోని ఆర్ అండ్ బి వసతి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల కు వారు శాలువా కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.అనంతరం టీటీడీ బోర్డు పాలక మండలి సభ్యులుగా పదవి భాధ్యతలు చేపట్టిన ఎమ్మెస్ రాజు కు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల, మడకశిర నియోజకవర్గం ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా బృందం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

- కర్ణాటకకు సంబంధించిన జపానందస్వామి దాతృత్వం
- ఎమ్మెల్యేలు దగ్గుపాటి, ఎంఎస్ రాజు విజ్ఞప్తితో ముందుకొచ్చిన జపానందస్వామి
- రూరల్ పంచాయతీలో 207కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : అనంతపురం రూరల్ పంచాయతీలోని వరద బాధితులకు కర్ణాటకకు చెందిన జపానంద స్వామి నిత్యవసర సరకులు పంపిణీ చేశారు. గత నెలాఖరులో వచ్చిన భారీ వర్షాలతో కారణంగా అనంతపురం రూరల్ పంచాయతీలోని రామకృష్ణకాలనీ, సుశీలరెడ్డి కాలనీ, అభ్యుదయ కాలనీ, నారాలోకేష్ కాలనీల్లోకి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చింది. దీంతో చాలా ఇళ్లలోకి నీరు వచ్చి తీవ్రంగా నష్టపోయారు. వరద బాధితులను ఆదుకోవాలని కర్ణాటకలోని పావగడకు చెందిన శ్రీ రామకృష్ణ సేవాశ్రమం ట్రస్టు వ్యవస్థాపకులు జపానందస్వామికి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు విజ్ఞప్తి చేశార. స్వామీజీ కూడ బాధితుల వివరాలు సేకరించి.. కచ్చితంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇవాళ జపానందస్వామి అనంతపురం రూరల్ పంచాయతీ కార్యాలయం వరద బాధితులకు నిత్యావసర సరుకులు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, సర్పంచ్ ఉదయ్, కార్పొరేటర్ హరిత తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి మేరకు మొత్తం 207కుటుంబాలకు నిత్యవసర సరకులు పంపిణీ చేసినట్టు



జపానందస్వామి, టిడిపి నేత గంగారామ్ తెలిపారు. ఇందుకు రామకృష్ణ సేవా సంస్థ పావుగడ, ఇన్ఫోసిస్ డెవలపర్స్ బెంగళూరు వారి సహకారం అందించిందన్నారు. ఇటు బాధితులు జపానం దస్వామికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు వార్డు మెంబర్లు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మడకశిర ప్రాంతాన్ని సోలార్‌హబ్‌గా తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల - సోలార్ పార్క్ ఏర్పాటు కోసం భూమిని పరిశీలన





**మడకశిర, మేజర్ న్యూస్:** ప్రతి సంవత్సరం కరువు కాటకాలతో అల్లాడుతున్న మడకశిర ప్రాంతంలో సోలార్ పార్కులను ఏర్పాటు చేసి, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని స్థానిక శాసన సభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తెలిపారు. మండల పరిధిలోని శనివారం బుల్లసముద్రం, హరే సముద్రం, మనూరు ,కల్లుమరి, పంచాయతీల పరిధిలో 10 వేల ఎకరాల భూమిని వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ, సోలార్ పార్కు కోసం భూములు ఇచ్చిన రైతులకు సంవత్సరానికి ఎకరాకు 31 వేల రూపాయలు లీజు చెల్లిస్తామని, ప్రతి రెండు సంవత్సరాలలకు ఒకసారి ఐదు శాతం లీజును పెంచి భూములు ఇచ్చిన రైతులను ఆదుకుంటామన్నారు.. నియోజక వర్గ వ్యాప్తంగా అత్యల్ప వర్షాలతో రైతులు కరువు కాటకాలతో అల్లాడుతు న్నారని , అప్పులు చేసి పంట పెట్టినప్పటికీ పెట్టిన పెట్టుబడి కూడా రైతులకు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. పంట పెట్టు బడి కింద రైతులు విరివిగా అప్పులు చేసి, అప్పుల ఊబిలో రైతులు కూరుకుపతున్నారన్నారు.

నియోజకవర్గ రైతుల పరిస్థితిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకు వెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి మడకశిర ప్రాంతంలో సోలార్ పార్క్ ఏర్పాటు కోసం ఆయన హామీ ఇచ్చారన్నారు.సీఎం హామీ మేరకు శనివారం భూములను పరిశీలించామని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి , ఆర్డీవో ఆనంద్ కుమార్, సోలార్ ఇంజనీర్ శివశంకర్, మండల అధికారులు, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇన్చార్జిలు నాగరాజు, మాజీ సర్పంచ్ జైపాల్, రఘురాం, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఆపార్ నమోదు కోసం స్కూల్ రికార్డులు మార్చడానికి ఉత్తర్వులు ఇవ్వడం సరికాదు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్టరీ (అపార్) కార్డుల నమోదు కోసం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం స్కూల్ రికార్డుల్లో మార్పు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం సరైంది కాదని, వెంటనే ఈ ఉత్తర్వులను విరమించుకోవాలని వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార గోప్యత అనేది లేకుండా ఆధార్,అపార్ బ్యాంక్, అకౌంట్,పాన్కార్డు అన్ని లింక్ అయి ఉంటాయి అపారు వివరాలు సేకరించే ఏజెన్సీ ఎవరికైనా విక్రయిస్తే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. ఆపార్ నమోదులో వివరాలు తప్పులతడకగా నమోదై విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆపార్ నమోదు సమస్యను పరిష్కరించాలని చంద్రశేఖర్ యాదవ్ తెలిపారు.

# ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్‌కు చట్టబద్దత కల్పించాలని ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వి.ఎం రవిశంకర్ ఆధ్వర్యంలో శనివారం జమ్మూ,కాశ్మీర్ రాష్ట్ర సచివాలయంలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కమీషన్‌ర్‌కు వినతిపత్రం అందచేశారు. రవిశంకర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో చట్టబద్ధత గత పది సంవత్సరాల నుంచి ఉన్నప్పటికీ జమ్మూ అండ్ కాశ్మీర్లో లేకపోవడం విచారకరమని తెలిపారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కు చట్టబద్ధత కల్పించడంతోనే ఎస్సీ ఎస్టీలకు జనాభా మేరకు బడ్జెట్లో కేటాయింపులు చేయడానికి అవకాశం ఉంటుందని, కేటాయింపుల మేరకు బడ్జెట్ వినియోగించడం ఫేల్ అవుతుందని తెలిపారు. లబ్దిదారులందరూ ఎస్సీ ఎస్టీలకు మాత్రమే నిధులు ఖర్చు చేయడానికి సాధ్యమవుతుందని కమిషనర్‌కు వివరించారు.



# 16న ఉమ్మడి అనంత జిల్లా మాదిగల ఆత్మీయ సదస్సుకు తరలిరండి - ఎంఈఎఫ్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఈనెల 16న జిల్లా కేంద్రంలోని లలిత కళాపరిషత్తులో నిర్వహిస్తున్న ఉమ్మడి అనంతపురము జిల్లా మాదిగల ఆత్మీయ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారని, ఈ సదస్సుకు మాదిగలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణంలోమాదిగల ఆత్మీయ సదస్సు కరపత్రాలను మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్)ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ ఆధారంగా త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు అవుతుందని విశ్వసిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.పి నగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యలమకూరు అశోక్, జిల్లా కోశాధికారి దేవర పుల్లన్న ,జిల్లా ఉపాధ్యక్షులు బండారు నాగేంద్ర, హనుమంతరావు, జిల్లా కార్యదర్శి సురేంద్ర, సురేష్, బాల నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# 18న వ్యక్తిగత అర్జీల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్** :రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 18న గ్రామ సచివాలయాలలో సీపీఐ,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యక్తిగత అర్జీల సమర్పణ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో వ్యక్తిగత అర్జీల కార్యక్రమాల కరపత్రాల ను సీపీఐ నాయకులు విడుదల చేశారు. జగదీష్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు, నిర్మాణాలు సుదూరం గా నివాసయోగ్యం కాని ప్రాంతాలలో కేటాయించారన్నారు. దీన్ని ఆనాడే సీపీఐ వ్యతిరేకించిన వైసిపి ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్లింది అని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత కూడా ముఖ్యమంత్రి హామీ ఇస్తూ, ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షల చొప్పున ఇస్తామని చెప్పారని, ప్రసు తం సిమెంటు, ఇసుక, ఇటుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా రూ. 5 లక్షలకు పెంచి గృహ నిర్మా ణానికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జగనన్న ఇచ్చిన లేఅవుట్లను ప్రభుత్వ లేఅవుట్లగా మార్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు గత ప్రభుత్వం తొమ్మిది సార్లు పెంచిందని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం నిలదీస్తూ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలను రద్దు చేస్తామన్నారు. ప్రస్తుతం విద్యుత్ కమిషన్ అనుమతించిం దంతో, చార్జీలు పెంచుతున్నట్లు చెప్పడం సరైంది కాదని, రాష్ట్ర ముఖ్యమంత్రి 11న జరిగే అసెంబ్లీ బడ్జెట్లో విద్యుత్ చార్జీలను పెంచడం లేదని రద్దు చేస్తున్నట్లు తెలియజేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ 18న సచివాలయాల ఎదుట వ్యక్తిగతల ఆర్జీ సమర్పణకు ప్రజలు పాల్గొని విజయ వంతం చేయాలన్నారు. విద్యుత్ చార్జీల 18 వేల కోట్ల ప్రజలపై మోపి కార్యక్రమం చేపడుతున్నారు అన్నారు. ప్రజల్లో 130 శాతం విద్యుత్ చార్జీల భారం పడుతుం దన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. నారాయణస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, నగర కార్యదర్శిఎన్ శ్రీరాములు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, నగర సహాయ కార్యదర్శి అల్లీపీరా, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళాయి స్వామి, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



# హలో విద్యార్థి.. చలో విజయనగరం

- నవంబర్ 27 నుంచి 30 వరకు విజయనగరంలో జరిగే ఏఐఎస్ఎఫ్ 49వరాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి
- యువగలం పాదయాత్రలో విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలి
- విద్యప్రైవేటీకరణ విద్యకార్పొరేటీకరణ విద్యాకాషాయకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన పోరాటాలకు సిద్ధం కావాలి




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు విజయనగరంలో నవంబర్ 27 నుంచి 30వ తేదీ వరకు జరుగుతున్న తరుణంలో శనివారం గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు వినోద్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ పాలకులను ఈ దేశం నుంచి తరిమి కొట్టాలని లక్ష్యంతో, స్వాతంత్ర సంగ్రామ పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలకు విజయనగరం వేదిక కానుందని తెలిపారు. విద్య ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ కాషాయకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యను పూర్తిగా కాషాయీకరణ చేసే పద్ధతులలో జాతీయ నూతన విద్యా విధానం వల్ల ఇప్పటికే రాష్ట్రంలో చాలా విద్యాసంస్థలు మూతబడడం కూడా జరిగిందని తక్షణమే జాతీయ నూతన విద్యా విధానం రద్దు చేయాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. యువగలం పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు ఇచ్చినటువంటి హామీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయడం వల్ల చాలామంది విద్యార్థులు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు అదేవిధంగా ఉన్నత చదువులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలన్నారు. వైద్య విద్యను పేదలకు దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తున్న జీవో నెంబర్ 107 108 రద్దు చేస్తామని ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మాట నిలబెట్టుకొని జీవో నెంబర్ 107 108 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యా రంగంలో ఉన్న సమస్యలపై విజయనగరంలో జరుగుతున్న మహాసభలలో సుదీర్ఘంగా నాలుగు రోజులపాటు చర్చించి భవిష్యత్తు కార్యాచరణకు ఈ మహాసభలు వేదిక కానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పట్టణ అధ్యక్షులు రోహిత్, పట్టణ కార్యవర్గ సభ్యులు సమీర్, లక్ష్మణ్, జూనియర్ కళాశాల మహిళా నాయకులు రెహానా, కరిష్మా, లత, జిహెన్ సరళ పాల్గొన్నారు.

## రాష్ట్ర భాష్య ఉపాధ్యాయ సంస్థ ఎస్ఎల్‌టి ఏపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గాండ్లపర్తి శివానందరెడ్డి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి నగరంలోని సంహిత డిగ్రీ కళాశాలలో శనివారం రాష్ట్రభాషోపాధ్యాయ సంస్థ ఎస్ ఎల్ టి ఏ పి రాష్ట్ర కార్యవర్గ జరిగిన సమావేశంలో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గాండ్లపర్తి శివానందరెడ్డిని, అదేవిధంగా ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి ఉపాధ్యక్షులుగా బి నరసింహమూర్తిని కే శచిదేవిని కార్యదర్శిగా నీలోఫర్ జాన్ ని ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఎం హరినాథ్ ని లీగల్ కమిటీ సభ్యులుగా ఎం క్రిశ్రీ అన్నను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది రాష్ట్ర కమిటీలు ఉమ్మడి అనంతపురం జిల్లాకు సముచిత స్థానం కల్పించినందుకు అనంతపురం జిల్లా అధ్యక్షులు వై ఆదిశేషయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జి వేణుగోపాల్ సత్యసాయి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి ఆనంద రెడ్డి రవికుమార్ లు హర్షం వ్యక్తం చేశారు. సంస్థ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని పేర్కొన్నారు. భాషా పండితుల యొక్క సమస్య పరిష్కరించాలని 117 జీవో రద్దు చేయాలని ఐఆర్ ప్రకటించాలని పిఆర్సి కమిషన్ పూర్తిస్థాయిలో నియమించాలని ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు తెలుగు మాధ్యమంలో పరీక్షలు రాయడానికి అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అహుడా చైర్మన్ పదవిని టిసి వరుణ్ కు ఇవ్వడం శుభ పరిణామం..

**– జనసేన నాయకులు బళ్లారి అనిల్ కుమార్..**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పదవిని కూటమి ప్రభుత్వం జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ కు ఇవ్వడం శుభపరిణామామని జనసేన నాయకులు బళ్లారి అనిల్ కుమార్ అన్నారు. ఉమ్మడి అనంత జిల్లా పై సంపూర్ణ అవగాహన ఉన్న వరుణ్ అన్నకు ఈ పదవి కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. టిసి వరుణ్ ఇలాంటి ఉన్నత పదవులు మరిన్ని అధిరోహించాలని బళ్లారి అనిల్ కుమార్ ఆకాంక్షించారు.